RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 19 డిసెంబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:168

# గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు

## అడ్డుకున్న పోలీసులు..పలువురి అరెస్ట్

## గాంధీభవన్ గేట్లు మూసేసిన పోలీసులు

# నిరసన ర్యాలీ



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ డిసెంబర్ 18 : నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీను ఇడి కేసులతో వేధిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది. బిజెపి కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయుకులు ధర్నా తల పెట్టారు. వివిధ జిల్లాల నుంచి గాంధీభవన్ కు భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. గాంధీభవన్ వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించారు. నిరసన పాల్గొంటున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. గాంధీభవన్ గేట్లు పోలీసులు మూసేయడంతో గాంధీభవన్ గేట్లు దాటేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించారు.కాగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య టీపీసీసీ జనరల్ సెక్రటరీ సంధ్యా రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. గాంధీ భవన్ నుంచి వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన సమయంలో, పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో సంధ్యా రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనను గమనించిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి, సంధ్యా రెడ్డికి దగ్గరుండి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



### మీనాక్షి నటరాజన్..

### .రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మాట్లాడుతూ

ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది.
నేషనల్ హెరల్డ్ పేపర్ కేసు విషయం లో అదే జరిగింది.
రేపు కూడా అదే జరుగుతుంది.
బీజేపీ పెడుతున్న అక్రమ కేసు లా గురించి ప్రజలకు వాస్తవాలు చెప్తాము.
గాంధి కుటుంబం పై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంది.
గాంధీ పేరు ని సైతం తొలిగిస్తుంది.
న్యాయం గెలివడానికి సమయం పట్టొచ్చు.. కానీ చివరికి గెలిచేది న్యాయమే..
నేషనల్ హెలర్డ్ పేపర్ గురించి బీజేపీ కి ఏమి తెలియదు.
మా మార్గమే అహింస మార్గం.. అలాగే శాంతుయుతంగా నిరసన చేసి ప్రజలకు వాస్తవాలు తెలిచేస్తాము.



### మహేష్ కుమార్ గౌడ్... పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ

రాహుల్, సోనియా గాంధీ పై బీజేపీ అక్రమ కేసు లు పెడుతుంది.
ఢిల్లీ కోర్టు లో ఈడీ వేసిన చార్జెషీట్ ని కొట్టివేసింది.
స్వతంత్రం నుండి ఉన్న పేపర్ నేషనల్ హెరల్డ్.
దేశ కోసం ఆస్తుకు త్యాగం చేసిన కుటుంబం గాంధి కుటుంబం.
అలాంటి కుటుంబం పై కావాలనే బీజేపీ వేధింపులకు గురి చేస్తుంది.
ఇదే అంశాన్ని మేము ప్రజలోకి తీసుకెళ్తాము.
శాంతియుతంగా మా నిరసన, ర్యాలీ ఉంటుంది.

# పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించాం

## రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది: రేవంత్ రెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 18 పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సిఎం ప్రజాపాలన ఏర్పడి రెండేళ్లు పూర్తైందని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోను కాంగ్రెస్ ను ఆశీర్విదించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం చూపించారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మొత్తం 8,335 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ గెలిచిందని, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 66 శాతం ఓట్లు సాధించిందని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ కూటమికి 33 శాతం సీట్లు వచ్చాయని, 94 నియోజక వర్గాల పరిధిలో పంచాయతీ ఎన్నికలు జరిగాయని, 87 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ మెజార్టీ సాధించిందని అన్నారు. రాష్ట్రంలో 12 వేలకు పైగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు పూర్తి అయ్యాయని తెలిపారు. బిఆర్ఎస్ 8 నియోజక వర్గాల్లో మాత్రమే మెజార్టీ సాధించిందని, ముథోల్ నియోజక వర్గంలో బిజెపి అధిక స్థానాలు గెలిచిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజక వర్గాల్లో ఆధిక్యం సాధించామని, రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించిందని అన్నారు. పేదలకు తాము అందిస్తున్న సంక్షేమ పథకాలే తమ విజయానికి కారణమని కొనియాడారు. 7,527 గ్రామ పంచాయితీలను కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, 808 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారని, పంచాయతీ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నామని, ఈ ఎన్నికల్లో ఎలాంటి అధికారిక దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడలేదని అన్నారు. పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, కక్ష రాజకీయాలకు దూరంగా ఉండి.. ప్రజలకు చేరువగా ఉండి విజయం సాధించామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్ లో మళ్లీ సంక్షోభం

ఢాకా, డిసెంబర్ 18 బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు వెలుస్తున్నాయని, అల్‌ఖైదాకు చెందిన వ్యక్తులు అక్కడ చురుగ్గా పనిచేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో ఇలాంటి ఉగ్రచర్యలు భారత్‌కు పెనుముప్పు అని ఆయన హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం భారత్‌కు అత్యంత ప్రమాదకరం అని అన్నారు.ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ మార్పు భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపనుందని తెలిపారు. లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతున్నారని వెల్లడించారు. ఇవన్నీ భారత్‌కు ముప్పేనని, ఇది వాస్తవమని వ్యాఖ్యానించారు. జమాతే ఇస్లామీ వంటి ఇతర ఇస్లామిక్ పార్టీలకు తాత్కాలిక ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. అలాంటి శక్తుల ప్రభావంతో బంగ్లాదేశ్‌లో అస్థిరత నెలకొందని అన్నారు.దేశంలోని సగం మంది ఓటర్లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేస్తోందని ఆరోపించారు. గతంలో ఇస్లామిక్ సంస్థలపై అవామీ లీగ్ పాలనలో విధించిన ఆంక్షలను యూనస్ ప్రభుత్వం సడలించిందని ఆయన అన్నారు.భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న పాక్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ తాత్కాలిక సర్కారు అంటకాగుతోందని విమర్శించారు. అవామీలీగ్ అధికారంలో ఉన్నప్పుడు భారత తూర్పు సరిహద్దులను ఉగ్రవాదుల నుంచి సురక్షితంగా ఉంచామని గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం తిరిగి రావాలని, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వీబీ-జీ రామ్ జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూ ఢిల్లీ డిసెంబర్ 18 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరుతో రెండు దశాబ్దాల క్రితం రూపొందిన గ్రామీణ ఉపాధి కల్పనా పథకాన్ని రద్దు చేసి మోదీ ప్రభుత్వం కొత్త చట్టం తెస్తున్నది. నరేగా స్థానంలో 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-(గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లు ని మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ బిల్లు నేడు లోక్‌సభలో ఆమోదం పొందింది.ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. కొందరు వీబీ-జీ రామ్ జీ బిల్లు ప్రతులను చించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో సభ రేపటికి వాయిదా పడింది.

# పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే.. నో పెట్రోల్.

## పాత వాహనాలకూ నో ఎంట్రీ.. అమల్లోకి కఠిన ఆంక్షలు

న్యూ ఢిల్లీ డిసెంబర్ 18 దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం గురువారం ఉదయం ఢిల్లీలో గాలి నాణ్యత సూచిక 358 వద్ద నమోదైంది.తీవ్ర కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రాప్ ఎం కింద కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలను అమలు చేస్తోంది. ఈ చర్యల్లో భాగంగా నేటి నుంచి కాలుష్య నియంత్రణ పత్రం లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపరు. పాత వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశం నిషేధించారు. బీఎస్-6 కంటే తక్కువ ప్రమాణాలు ఉండే ఢిల్లీయేతర ప్రైవేట్ వాహనాలను రాజధానిలోకి అనుమతించరు.'ఢిల్లీయేతర నాన్-బీ6 వాణిజ్య, ప్రైవేట్ వాహనాలను బార్డర్ వద్ద తనిఖీలు చేస్తున్నాము. కాలం చెల్లిన పాత వాహనాలను రాజధానిలోకి అనుమతించడం లేదు. నిబంధనలు ఉల్లంఘించి నగరంలోకి ప్రవేశిస్తే.. రూ.20 వేలు జరిమానా విధిస్తాం. అదేవిధంగా కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రం లేని డ్రైవర్లకు కూడా జరిమానా విధిస్తున్నాము' అని ఢిల్లీ రవాణా శాఖ అధికారి దిలీప్ తెలిపారు.నిత్యం పొరుగు రాష్ట్రాల నుంచి ఢిల్లీకి దాదాపు 15 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రభుత్వ నిర్ణయంతో 12 లక్షల వాహనాలపై ప్రభావం పడనుంది. మరోవైపు గ్రాఫ్ ఫోర్ నిబంధనల నేపథ్యంలో ఒకటి నుంచి ఐదో తరగతుల విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు.

ప్రజాబలం

19 డిసెంబర్ 2025 శుక్రవారం

# కాషాయంగా మారుతున్న అరుణం

కేరళలో భారతీయ జనతా పార్టీ వికసించడం ప్రారంభించింది. భారతీయ జనతా పార్టీకి ఇప్పుడు ఓ సీఎం ఫేస్ కూడా రెడీగా ఉన్నారు . కాకపోతే ఆ ఫేస్ ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నారు. కానీ బీజేపీతో దగ్గరగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నా లేనట్లేగానే వ్యవహరిస్తున్నారు. ఆయనే శశిథరూర్. రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలంటే.. ముఖ్యంగా ఎదుగుతున్న పార్టీకి ఓ బలమైన నాయకత్వం కావాలి. కేరళలో ఇప్పటి వరకూ అలాంటి నాయకత్వాన్ని బీజేపీ పలుమార్లు టెస్ట్ చేసింది. రాజీవ్ చంద్రశేఖర్, సురేష్ గోపి సహా చాలా మందిని ప్రయత్నించింది. ఏదీ వర్కవుట్ కాలేదు. కానీ శశిథరూర్ మాత్రం అందరి కంటే బెస్ట్ ఆప్షన్ అవుతారుకేరళలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు పాలకవర్గం సిపిఎం నేతృత్వం లోని ఎల్‌డిఎఫ్‌కు, విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని యుడిఎఫ్‌కు గట్టి షాక్ ఇచ్చాయి. చివరకు కేరళ రాజకీయ తెరపై 'కమలం' విరిసింది. రానున్న ఏప్రిల్ మే నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి కూడా అధికారం చేపట్టేలా ఈ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ప్రేరణ కలిగిస్తాయని ఎంతో కలలుగన్న ఎల్‌డిఎఫ్‌కు తీవ్ర ఆశాభంగం తప్పలేదు. గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నేతృత్వం లోని విపక్షానికే చోటు లభించడం అనూహ్య పరిణామం. 14 జిల్లా పంచాయతీల్లో ఒక్కో ఫ్రంట్ చెరి సమాన సంఖ్యలో సీట్లు దక్కించుకున్నాయి. గత రెండు దశాబ్దాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ప్రజలను ప్రభావితం చేయడంలో పాలకవర్గం ఎల్‌డిఎఫ్ రికార్డు నెలకొల్పినప్పటికీ, ఈసారి దశాబ్ద కాలంగా అధికారంలో లేని యుడిఎఫ్ పైనే ఓటర్లు సానుభూతి చూపించడం ప్రత్యేకంగా గమనించవలసి ఉంది. ప్రతి ఐదేళ్లకు ప్రభుత్వం మారే 50 ఏళ్ల సంప్రదాయాన్ని 2021 లో ఎల్‌డిఎఫ్ ఛేదించినా, ఈసారి ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగానే కనిపించింది. శబరిమల అయ్యప్ప క్షేత్రంలోని బంగారు ఆభరణాల చోరీ, ఆలయ యాజమాన్య బోర్డు ప్రెసిడెంట్ అయిన సిపిఎం నాయకుని అరెస్టు, ఆయనపై తదుపరి చర్య తీసుకోవడానికి అధికార పార్టీ సిపిఎం అంగీకరించకపోవడం ఇవన్నీ అయ్యప్ప భక్తులకే కాదు, ప్రజలకు కూడా తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. ఈ విషయం లో అలసత్వం చూపిస్తే తీవ్ర పరిణామాలుంటాయని యుడిఎఫ్ హెచ్చరించింది కూడా. ఇక కాంగ్రెస్ నేతృత్వం లోని యుడిఫ్ విషయానికి వస్తే యువజన కాంగ్రెస్ శాసనసభ్యునిపై అత్యాచార కేసులు ఉన్నప్పటికీ, స్థానిక విజయం అసెంబ్లీ ఎన్నికల ముందు యుడిఎఫ్‌ను మరింత బలోపేతం చేసిందని చెప్పవచ్చు. కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలున్నాయి. కానీ వాటి గురించి ప్రజలు పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వమే ఆ సమస్యను పరిష్కరించుకుంటుందని విడిచిపెట్టి యుడిఎఫ్‌కే పట్టం కట్టారు. దీన్ని గమనించి పార్టీలోని అంతర్గత కుమ్ములాటల చిక్కుముడులను అధిష్ఠాన వర్గం ముందు పరిష్కరించక తప్పదు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో ఎప్పటికప్పుడు పరిశీలించి, ఆమేరకు స్థానిక నాయకత్వాన్ని పటిష్టపర్చాలి. ప్రజల్లో పార్టీపై నమ్మకం పెంచాలి. ఈ విజయావకాశాన్ని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమకు తిరిగి ప్రజలు పట్టం కట్టేలా కాంగ్రెస్ నేతృత్వం లోని యుడిఎఫ్ గట్టిగా నిర్మాణాత్మక కృషి సాగిస్తేనే కొంతవరకు నెగ్గుకు రాగలుగుతుంది. తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఘన విజయం సాధించిన ఎన్‌డిఎ కూటమి కార్పొరేషన్ పాలనా పగ్గాలు చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకుంటోంది.. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో 45 ఏళ్లుగా ఎల్‌డిఎఫ్ పాలనే కొనసాగుతోంది. ఈసారి మొత్తం 101 వార్డుల్లో 50 వార్డులను బిజెపి (ఎన్‌డిఎ) గెల్చుకుంది. ఎల్‌డిఎఫ్‌కు 29 వార్డులు, యుడిఎఫ్‌కు 19 వార్డులు మాత్రమే దక్కాయి. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ఇంకా చాలా కాలం ఉన్నప్పటికీ తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈసారి గెలుపొందడానికి బిజెపి వ్యూహాలు రూపొందిస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ ఎల్‌డిఎఫ్ 99, విపక్షం యుడిఎఫ్ 41 స్థానాలు గెల్చుకోగా, త్రిస్సూర్ స్థానాన్ని ఎన్‌డిఎ దక్కించుకుంది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్‌డిఎ థర్డ్ ఫ్రంట్‌గా అవతరించకుండా ఉంటే స్థానిక సంస్థల విజయాలపై యుడిఎఫ్ మరింత ఉత్సాహంగా ఉండేది. రాష్ట్రంలో ఎక్కువగా ద్విపార్శ్వ సంకీర్ణ పోటీలు జరుగుతున్నాయి. ఈ పార్టీలు ఏ సమయంలో ఎటువైపు మొగ్గు చూపుతాయో చెప్పడం కష్టం. ఈ నేపథ్యంలో మూడవ ఫ్రంట్‌గా ఎన్‌డిఎ కూటమి అవతరించడం మిగతా పార్టీలన్నిటికీ గందరగోళంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. దేశంలోనే ఏకైక వామపక్ష పాలక రాష్ట్రంగా కేవలం తన వ్యక్తిత్వంతో ఆదర్శాన్ని పినరయి విజయన్ ప్రదర్శించారు. ఇప్పుడు ఓటు వాటాల పరంగా వారి ఉనికితో సంబంధం లేకుండా ఎల్‌డిఎఫ్ ఓడిపోవడం వామపక్ష పార్టీలను ఓ మూలకు నెట్టేసినట్టే అవుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సురేష్ గోపీ త్రిస్సూర్ లోక్‌సభ స్థానం నుంచి 74,686 ఓట్ల మెజార్టీతో చారిత్రాత్మక విజయం సాధించారు. బిజెపి ఏకైక ఎంపీగా నిలిచారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో త్రిముఖ పోటీకి నాంది పలికిందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి విజయావకాశాలు మెండుగా ఉంటాయని కాషాయ నాథులు అంచనా వేశారు. కానీ లోక్‌సభ ఎన్నికల ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై ఏమాత్రం పడలేదు. కమలనాథుల అంచనాలన్నీ తలకిందులయ్యాయి. 2020 నుంచి త్రిస్సూర్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు బిజెపికి తప్పుడు సంకేతాలనే అందిస్తున్నాయి. ఆనాడు త్రిస్సూర్ అసెంబ్లీలో బిజెపి 6, ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ చెరో 24 స్థానాలను సాధించుకున్నాయి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో త్రిస్సూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఇలాంటి ఫలితాలు రాకూడదని పార్టీలు అనుకుంటున్నాయి. ఏదేమైనా సిపిఎం పట్టు సడలి అరుణ కిరణాలు మసకబారుతున్నాయా? అన్నప్రశ్న ఎదురవుతోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన విజయాలతో బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో బలంగా పోటీ పడటం ఖాయంగా కనిపిస్తోంది. 2026లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తన ఓటు బ్యాంకును బీజేపీకి కోల్పోతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎప్..స్థానిక ఎన్నికల్లో అత్యధిక విజయాలు సాధించింది. ఇదే ట్రెండ్ కొనసాగితే.. ముక్కోణపు పోటీ జరుగుతుంది. అప్పుడు ముఖ్యమంత్రి అభ్యర్థులే కీలకం అవుతారు. శశిథరూర్ ..బీజేపీ సీఎం ఫేస్ గా నిలబడితే.. అదో అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. మోదీ, షాల రాజకీయాలను .. ఎవరూ తక్కువ అంచనా వేయలేరు.














**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**ఏఐసీసీ పిలుపు మేరకు గాంధీభవన్‌నుంచి బీజేపీ కార్యాలయం వరకు నిరసన కార్యాక్రమంలో పాల్గొన్న గోషామహల్ కాంగ్రెస్ నాయకులు ఎం.సునీతారావ్,తెలంగాణా ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ ,నిర్మల్ కూమార్ యాదవ్ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రోహిత్ ముదిరాజ్ ఖైరతాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఇఫ్తాకార్ , ఖదీర్ ,శ్రీనివాస్, షా మహమ్మద్ ఆరీఫ్ ,నర్సింగ్ రావ్ నేత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# హైదరాబాద్, శ్రీశైలానికి రానున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 18, 2025 భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) శ్రీ గ్యానేశ్ కుమార్ అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు రానున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన మధ్యాహ్నం 12.00 గంటలకు హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు.హైదరాబాద్‌కు వచ్చిన అనంతరం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలానికి ప్రయాణం చేయనున్నారు. ఆయన సాయంత్రం 6.30 గంటలకు శ్రీశైలంలోని బ్రహ్మారాంభ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. మరుసటి రోజు తెల్లవారుజామున ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో మహా ఆరతి కార్యక్రమంలో పాల్గొని దర్శనం చేసుకుంటారు. శ్రీశైలంలో సీఈసీ పర్యటన పూర్తిగా భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాగా, ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి అధికారిక సమావేశాలు లేదా పరిపాలనా కార్యక్రమాలు ఉండవని అధికారులు తెలిపారు.హైదరాబాద్ షెడ్యూల్‌లో భాగంగా శ్రీ గ్యానేశ్ కుమార్ నగరంలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం గల ప్రాంతాలను సందర్శించనున్నారు. ఇందులో గోల్కొండ కోట, హుస్సేన్‌సాగర్, చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం ఉన్నాయి. అదేవిధంగా ఎన్నికల నిర్వహణలో కీలకమైన తెలంగాణ రాష్ట్ర బూత్ లెవల్ అధికారులతో (బీఎల్‌వోలు) రవీంద్రభారతి ఆడిటోరియంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టంగా అమలు చేయడంపై దిశానిర్దేశం చేయనున్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# గాంధీజీ పేరు తీసేస్తే చరిత్ర మారుతుందా?

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు గాంధీజీని అవమానించినట్లే రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ధ్వజం హైదరాబాద్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరును తొలగించడం ఆయనను అవమానించినట్లేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన పేరును తొలగించడం సిగ్గుచేటని అన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో 2005లో ఆనాటి యూపీఎ ప్రభుత్వం చారిత్రాత్మకమైన ఉపాధి హామీ పథకాన్నితీసుకువస్తే గడచిన పది సంవత్సరాల నుంచి బిజేపీ ప్రభుత్వం ఆ పథకానికి తూట్లుపొడుస్తూ నీరుగారుస్తోందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి, రా(ష్టాలపై 40 శాతం భారాన్ని నెట్టడం పేదల పొట్ట కొట్టడమేనని దుయ్యబట్టారు. ఈ రోజు పార్లమెంట్‌లో తీసుకువచ్చిన బిల్లు అభివృద్ధి తిరోగమనమేనని, రా(ష్టాలపై మోయలేని భారమని అన్నారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన ‹మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం› (MGNREGA) ఇప్పుడు ‹వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్› (VB-G RAM-G) గా మార్చడం అన్యాయమని అన్నారు. లోక్‌సభలో బలవంతంగా గురువారం ఆమోదించిన ఈ కొత్త బిల్లు, పథకం యొక్క స్వభావాన్ని, నిధుల సమీకరణను పూర్తిగా మార్చివేసిందని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద 20 ఏళ్ల క్రితం యూపీఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం పేరు మార్చడం వెనుక కేంద్ర పాలకుల సంకుచిత మనస్తత్వం కనిపిస్తోందని, పేరు మార్చినంత మాత్రాన వారి వైఫల్యాల నుంచి కప్పిపుచ్చుకోలేరని అన్నారు. వికసిత్ భారత్ అని నినాదాలు ఇస్తూ, గ్రామీణ భారతానికి వెన్నెముకగా ఉన్న పథకాన్ని అగాధంలోకి నెడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. రా(ష్టాల హక్కులను కాలరాస్తూ, పేదల కడుపు కొడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# పర్ఫెక్షనే కాదు...

# సిన్సియారిటీ కూడా అవసరం

**పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్ గవర్నెన్స్'**

**ప్రజాసేవలో బాహ్య ఒత్తిళ్ల కంటే అంతర్గత బలహీనతలే ప్రమాదకరం**

**యువ సివిల్ సర్వెంట్లకు మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశం**



'ఈ దేశం మీ నుంచి కేవలం పర్ఫెక్షన్ మాత్రమే ఆశించడం లేదు... అంతకంటే ఎక్కువగా మీరు చేసే పనిలో సిన్సియారిటీని కూడా కోరుకుంటోంది' అని యువ సివిల్ సర్వెంట్లకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిశా నిర్దేశం చేశారు. గురువారం జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణలో నిర్వహించిన 'స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఫర్ ఏఐఎస్ సీసీఎస్ ఆఫీసర్స్ – 2025' ముగింపు వేడుకలకు ఆయన విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గవర్నెన్స్ అంటే కేవలం ఫైళ్లు, నిబంధనలు కాదని, అది ప్రజలతో మమేకమయ్యే ఒక హ్యూమన్ రిలేషన్ అని అన్నారు. అధికారం, దా, ప్రోటోకాల్స్ అన్నీ తాత్కాలికమని.. ప్రజల జీవితాల్లో మీరు తీసుకొచ్చే సానుకూల మార్పు మాత్రమే శాశ్వతమన్నారు. నిర్ణయాలు తీసుకునే సమయంలో సమాజంలోని చిట్టచివరి వ్యక్తిని, నిరుపేదల ప్రయోజనాలనూ పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. అప్పుడే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయన్నారు. కార్యాలయాలకు మాత్రమే పరిమితం కాకుండా నిత్యం ప్రజలతో మమేకం కావాలని ఉద్బోధించారు. ప్రజా సేవలో బాహ్య ఒత్తిళ్ల కంటే అహంకారం, ఉదాసీనత, అవినీతి లాంటి అంతర్గత బలహీనతలే ప్రమాదకరమని హెచ్చరించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ స్వీయ నియంత్రణ పాటిస్తూనే... నిజాయితీ, వినమ్రత, ధైర్యం కోల్పోవద్దని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పౌర సేవలు ప్రజల ముంగిటకు చేరాలంటే టెక్నాలజీ వినియోగం అత్యవసరమన్నారు. అయితే... ఆ సాంకేతికత ప్రజలకు చేరువగా ఉండాలి కానీ, వారిని భయపెట్టేలా ఉండొద్దన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే 'గుడ్ గవర్నెన్స్' సాధ్యమవుతుందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని యువ అధికారులకు సూచించారు.



## ప్రతిపలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలు .

## గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పునాది : మంత్రి పొంగులేటి



కొత్తగూడెంలో ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల అభినందన సహైదరాబాద్ చుంచుపల్లి (కొత్తగూడెం) : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని, ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికి పైగా సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందించారు.– కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టుసభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాజకీయాల్లో ఏ పార్టీ జెండా ఎగరాలన్నా, ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాది అని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రలతో వ్యవహరించిందని, కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలపరిచిందని పేర్కొన్నారు. ঃঃభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెపలాడించిన ఘనత మీదేঃঃ అని ఆయన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అన్నారు.– ప్రతిపలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలుపంచాయతీ ఫలితాలపై ప్రతిపలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు.



ఓటమిని జీర్ణించుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.– కార్యకర్తలకు భరోసా.. cనేనున్నానంటూc హామీకొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. ঃঃమీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటాঃঃ అని భరోసానిచ్చారు. తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.– హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందిరాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు.

# అధికారిగా కాదు ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందాలి

**మార్పు, గౌరవం తీసుకొస్తే మీరు విజయం సాధించినట్టే**

**నిజాయితీగా సేవ చేయండి ధైర్యంగా నిర్ణయాలు తీసుకోండి**

**సివిల్ సర్వీస్ అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



ప్రజలు మిమ్మల్నిఒక అధికారిగా మాత్రమే కాకుండా ప్రజాసేవకుడిగా గుర్తుపెట్టుకోవడం వల్లనే సివిల్ సర్వీసెస్ దాకు న్యాయం చేయగలిగిన వారుగా నిలిచిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (వీజ=న=ణ)లో ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ అధికారులు 10 వారాల శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంసీఆర్హెఆర్డీ వైస్ చైర్ పర్సన్ శాంతకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రతిరోజు కార్యాలయాన్ని వదిలి వెళ్లే ముందు మిమ్ములని మీరు ఒక ప్రశ్న వేసుకోండి.. మీ పని ద్వారా ఎవరి జీవితంలో అయినా ఒక మంచి మార్పు, గౌరవాన్ని తీసుకువచ్చిందా ప్రశ్నించుకోండి? అవును అని సమాధానం వస్తే.. ఆరోజు మీరు ఎంత కఠినపరిస్థితుల్లో విధి నిర్వహణ చేసినా.. మీరు విజయం సాధించినట్టేనని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. నిజాయితీతో సేవ చేయండి.. ధైర్యంగా నిర్ణయాలు తీసుకోండి.. మానవత్వంతో వ్యవహరించండి.. నాయకత్వంతో ముందుకు సాగండి.. అని శిక్షణలో ఉన్న అధికారులకు భట్టి విక్రమార్క సూచించారు.కఠినమైన శిక్షణా కార్యక్రమం ముగిసిపోయి.. బాధ్యత, వివేకం, విచక్షణ, ప్రజా విశ్వాసంతో కూడిన కొత్త ఆరంభాన్ని అందిస్తోందని అన్నారు. అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన 203 మంది అధికారులు ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ ఉప ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఇక్కడకు మీరంతా ఇంజినీర్లు, వైద్యులు, ఆర్థిక నిపుణులు, న్యాయవాదులు, సాంకేతిక నిపుణులుగా వచ్చారు... ఇక్కడనుంచి అత్యున్నత స్థాయి గుర్తింపు, గౌరవంతో బయటకు వెళుతున్నారు. మీ ప్రతిభకు అర్హతలకు అనేక అవకాశాలు మీ ముందున్నాయని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ రోజు కేవలం ఆనందపడే కార్యక్రమం మాత్రమే కాదు. ఇక్కడనుంచి బాధ్యతలు, బదిలీలు, క్లిష్టమైన సమస్యలు, ప్రజలకు సంబంధించిన ఫైళ్లు, ఉంటాయి. మీరు సరైన సమయంలో స్పందించాల్సిన అంశాలు ఉంటాయి. విధి నిర్వహణలో మీరు నిర్లక్ష్యంతో తీసుకునే ఒక నిర్ణయం ఒకరి జీవితాన్ని ఏళ్లపాటు ప్రభావితం చేయగలదు.. అందువల్ల నిబద్ధతతో విధి నిర్వహణ చేయాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.పాలనలో ఒత్తిడి, కఠినమైన సందర్భాలు, మానవీయతతో కూడిన నిర్ణయాలు, ప్రజాశ్రేయస్సు కోసం శ్రమించే సందర్భాలు.. ఉంటాయి. కొన్ని సందర్భాల్లో ప్రశంశలు, విమర్శలు కూడా వస్తాయి. అన్నింటిని.. ప్రజల కోసమే అన్నభావనతో ముందుకు వెళ్లాలని ఆయన చెప్పారు. యువ సివిల్ సర్వెంట్స్ గా అడుగు పెడుతున్న ఈ సమయం.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగవంతంగా అభివృద్ధిని సాధిస్తోంది. మీరు ప్రజాసేవలోకి అడుగుపెడుతున్న ఈ సమయం వేగవంతమైన మార్పుల కాలం, టెక్నాలజీ పాలన రూపు రేఖలు మారుస్తోంది అన్నారు. సోషల్ మీడియా విజయాలను, తప్పిదాలను రెండింటినీ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ప్రపంచ ఆర్థిక, వాతావరణ, భౌగోళిక, రాజకీయ షాకులు ముందస్తు హెచ్చరిక లేకుండా వస్తున్నాయి అని డిప్యూటీ సీఎం వివరించారు.ప్రజలు మరింత సమాచారం కలిగి ఉన్నారు. అదేవిధంగా ప్రశ్నిస్తున్నారు.. కారణాల పట్ల చాలా అసహనంగా ఉన్నారన్నారు. మీరు నిరంతరం నేర్చుకోవాలి.. అవసరమైతే పాత విషయాలను వదలిపెట్టాలి. ఎప్పటికప్పుడు మార్పులకు అనుగుణంగా రూపాంతరం చెందాలని శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. ఈ మారుతున్న ప్రపంచంలో మూడు అంశాలు మాత్రం ఎప్పటికీ మారకూడదన్నారు. చరిత్ర (జఝ్ఘుతీఖ్వీవతీ), నమ్మకత్వం (జతీవసుఅఎఆశ్రీఙఎ), కరుణ



(జశీఎజూఋంంఅశీఅ) , ఇవి మృదువైన విలువలు కావు. ఒక అధికారి సంపాదించగలిగే అత్యంత కఠినమైన ఆస్తులు ఇవే, అదే సమయంలో కోల్పోవడం కూడా అత్యంత సులభమైనవే అన్నారు.ఉద్యోగం ప్రారంభ దశలో అధికారం అంటే ప్రాముఖ్యత అని పొరపాటు పడటం సులభం,దయచేసి ఇది గుర్తుంచుకోండన్నారు. అధికారాన్ని మీరు స్వంతం చేసుకోరు. మీరు దాన్ని నమ్మకంగా నిర్వహిస్తారు రాజ్యాంగం నుంచి, చట్టం నుంచి, చివరికి ప్రజల నుంచి. మీరు పౌరుల కంటే పైగా ఉంచబడలేదు. విధానం మరియు వాస్తవం మధ్య, రాష్ట్రం మరియు అత్యంత బలహీనమైన పౌరుడి మధ్య మీరు నిలబెట్టబడ్డారు అన్న వాస్తవాన్ని గుర్తించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. మీ విజయాన్ని మీరు జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్యతో కొలవరు. మీరు అక్కడ ఉండటం వల్ల ఎన్ని జీవితాలు నిశ్శబ్దంగా సులభమయ్యాయో దానితో కొలుస్తారు అని తెలిపారు. మీరు వేర్వేరు రాష్ట్రాల నుంచి, వేర్వేరు ప్రాంతాల నుంచి, వేర్వేరు నేపథ్యాల నుంచి వచ్చారు. కొంతమంది తెలంగాణకు చెందినవారు, మరికొందరు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు. మీరు వేర్వేరు సేవలను, వేర్వేరు విభాగాలను ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. కానీ మీ అందరినీ కలిపే ఒక ప్రశ్న ఉంది. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు తప్పకుండా అడిగి ఉంటారు అని ఆసక్తిగా డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ఈ వయసులో, ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు ఉన్నప్పుడు కూడా, మీరు ఎందుకు ప్రభుత్వ సేవను ఎంచుకున్నారు? మీరు కార్పొరేట్ రంగంలోకి వెళ్లి సంపాదించవచ్చు కదా ? పేరు ప్రఖ్యాతులు సంపాదించవచ్చు కదా ? స్వంత వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు కదా? కానీ మీరు రాష్ట్ర వ్యవస్థలో పనిచేయాలని, ప్రజా కార్యక్రమాలను అమలు చేయాలని, మీ పేరు కూడా తెలియని పౌరులకు సేవ చేయాలని ఎంచుకున్నారు. ఆ ఎంపికకు విలువ ఉంది, అదే మీ వ్యక్తిత్వాన్ని నిర్వచిస్తుందని పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పుడు, మహాత్మా గాంధీని సలహా అడిగారు. అప్పుడు గాంధీజీ స్పందిస్తూ ఎప్పుడైనా సందేహం వచ్చినప్పుడు, మీరు చూసిన అత్యంత పేద, బలహీనమైన వ్యక్తిని గుర్తు చేసుకోండి. మీ నిర్ణయం ఆ వ్యక్తికి ఉపయోగపడుతుందా? అని మీరే మిమ్ములను ప్రశ్నించుకోండి. ఉపయోగపడితే అదే సరైన నిర్ణయంగా భావించండి గాంధీజీ నెహ్రూ కు సలహా ఇచ్చారని వివరించారు. ఆ సరళమైన పరీక్ష అనేక తరాలుగా ప్రజాసేవకులను మార్గనిర్దేశం చేసింది. అది ఈ రోజుకీ అంతే ప్రాధాన్యతతో ఉంది అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రజాజీవితంలో మెల్లగా దారి తప్పడం చాలా సులభం. దూరంగా మారడం, బాధ్యత కంటే అధికారాన్ని ఎక్కువగా ఆస్వాదించడం అందులో భాగమే. మొదటిసారి సేవలో చేరినప్పుడు ఉన్న లక్ష్యాన్ని, అనుకోకుండా అయినా, మరిచిపోవడం జరుగుతుందని తెలిపారు. దీని నుంచి మిమ్ములను మీరే కాపాడుకోండి. సాధారణ ప్రజలతో ఎప్పుడూ సంబంధం కొనసాగించండి. గౌరవంతో కలవండి. ఓర్పుతో వినండి. పౌరులతో గడిపే సమయం పని నుంచి దూరం చేసే విషయం కాదు అన్నారు.అదే మీ పని యొక్క అసలైన ఉద్దేశ్యం కూడా అని డిప్యూటీ సీఎం వివరించారు. ఎయిర్ కండిషన్డ్ కార్యాలయంలో కూర్చుని ఫైళ్లను క్లియర్ చేయడం అవసరమే. కానీ అది మానవ సంబంధాలకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోండన్నారు. ఈ ప్రాంగణాన్ని మీరు జ్ఞానం, ఆత్మవిశ్వాసం, ఆశతో విడిచిపెడుతున్నారు. ఇకమీకు అవసరమయ్యేది వివేచన, వినయం, నైతిక ధైర్యం అని డిప్యూటీ సీఎం వివరించారు. మన సంస్థల భవిష్యత్తు ప్రసంగాల వల్ల లేదా విధానాల వల్ల మాత్రమే కాదు. మీరు ప్రతిరోజూ తీసుకునే నిర్ణయాల వల్ల, చాలాసార్లు నిశ్శబ్దంగా, గుర్తింపు లేకుండా, ఎవరూ చూడని సమయంలో తీసుకునే నిర్ణయాల వల్ల రూపుదిద్దుకుంటుంది అన్నారు. నిజాయితీతో సేవ చేయండి. ధైర్యంతో నిర్ణయాలు తీసుకోండి. సానుభూతితో నాయకత్వం వహించండి అని శిక్షణ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

# గన్నవరంలో వంశీకి కలిసొచ్చేనా

విజయవాడ, డిసెంబర్ 18,గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి.ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది.వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశమైంది. వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది. గన్నవరం టీడీపీలో నెలకొన్న అసంతృప్తులను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# అనంతలో టీడీపీ వర్సెస్ బీజేపీ


అనంతపురం, డిసెంబర్ 18 అనంతపురం జిల్లాలోని రాయదుర్గంలో టీడీపీ, బీజేపీల మధ్య రాజకీయ యుద్ధం జరుగుతుంది. బీజేపీ నేత కాపు రామచంద్రారెడ్డి ముందస్తు వ్యూహంతో వెళుతున్నట్లే కనిపిస్తుంది. బీజేపీలో ఉన్నప్పటికీ ఆయన మనసంతా వైసీపీలో ఉన్నట్లే కనిపిస్తుంది. రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బీజేపీలో చేరారు. అయితే ఆయన వ్యవహారశైలిని చూస్తుంటే బీజేపీలో ఎక్కువ రోజులు ఉండేటట్లు కనిపించడం లేదు. తన మైనింగ్ వ్యవహారాలను కాపాడుకోవడానికే బీజేపీలో చేరారని టీడీపీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు వంటి వారు విమర్శిస్తున్నారు. ఆయన అక్రమంగా గనులను తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఇటీవల టీడీపీ నేతలు ఆందోళనకు కూడా దిగారు. కానీ కాపు రామచంద్రారెడ్డి మాత్రం వైసీపీలో ఉన్నవారందరికీ బీజేపీ కండువాలను కప్పుతున్నారు.కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం నియోజకవర్గం నుంచి మూడు సార్లు గెలుపొందారు. 2009లో గెలిచిన కాపు 2012లో జరిగిన ఉపఎన్నికలలో గెలుపొందారు. తిరిగి 2019 లో గెలిచారు. రాయదుర్గం నుంచి గెలుస్తూ వస్తున్న కాపు రామచంద్రారెడ్డికి గత ఎన్నికల్ల వైఎస్ జగన్ టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో కాపు రామచంద్రారెడ్డి బీజేపీలో చేరారు. కానీ బీజేపీలో చేరినప్పటికీ అక్కడ కూటమి నేతలకు మధ్య పొసగడం లేదు. టీడీపీ వర్సెస్ బీజేపీగా రాయదుర్గం నియోజకవర్గంలో నడుస్తుంది. వైసీపీ ఇక్కడ కొంత సైలెంట్ గా ఉన్నప్పటికీ ప్రధానంగా బీజేపీ, టీడీపీ ల మధ్య వైరం కొనసాగుతున్నట్లు కనిపిస్తుంది. కాల్వ శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి లు గత కొన్ని ఎన్నికల్లో వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేయడంతో కూటమి పార్టీలో ఉన్న సయోధ్య కుదరలేదు.ఇక్కడ కూటమి తరుపున ఏ కార్యక్రమం జరిగినప్పటికీ టీడీపీ, బీజేపీ లు ఎడమొఖం,పెడముఖంలానే ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో టీడీపీ నేతలతో పాటు బీజేపీ నేతలు పాల్గొనడం లేదు. అయితే కాపు రామచంద్రారెడ్డి కేవలం తన గనుల తవ్వకాల కోసమే తాత్కాలికంగా బీజేపీ పంచన చేరారని, ఎన్నికలకు ముందు తిరిగి వైసీపీలోకి వెళ్లడం ఖాయమని టీడీపీ నేతలు చెబుతున్నారు. అటువంటి నేతకు ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని కొందరు టీడీపీ నేతలు బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

అయినా బీజేపీ నేతలు మాత్రం పట్టించుకోకపోవడంతో రాయదుర్గం నియోజకవర్గంలో టీడీపీ వర్సెస్ బీజేపీ అన్న రీతిలోనే కార్యక్రమాలు సాగుతున్నాయి. బీజేపీ నేత కాపు రామచంద్రారెడ్డి కి వ్యతిరేకంగా టీడీపీ నేతలు నిరసన ప్రదర్శనలు కూడా చేస్తుండం రాయదుర్గం నియోజకవర్గం ప్రత్యేకత.

# వాట్సప్ లో టిక్కెట్ల బుకింగ్

విజయవాడ, డిసెంబర్ 18, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది! ఇకపై ఏపీఎస్ఆర్టీసీ బస్సు టికెట్లను వాట్సాప్ ద్వారానే సులభంగా బుక్ చేసుకోవచ్చు. 9552300009 నంబర్‌కు 'ఊఎ' అని మెసేజ్ పంపి, ప్రయాణ వివరాలు అందించి, ఆన్‌లైన్‌లో పేమెంట్ చేస్తే చాలు. టికెట్ మీ వాట్సాప్‌కే వస్తుంది. ఈ కొత్త సేవను ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఆర్టీసీ సూచిస్తోంది. ప్రయాణికులు నిమిషాల వ్యవధిలోనే బసు టికెట్లను బుక్ చేసుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తీపికబురు చెప్పింది.. ఏపీఎస్ఆర్టీసీ బస్సుల టికెట్లను వాట్సాప్ (మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఆర్టీసీ యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.. కానీ ఇకపై వాట్సాప్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చు. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా చాలా సులభంగా ఈ టికెట్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ ట్వీట్ చేసింది.. ప్రయాణికులు వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో టికెట్లను వాట్సాప్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలో చెబుతూ వివరాలు కూడా ప్రస్తావించారు.ప్రయాణికులు 9552300009 నంబర్‌ను సేవ్ చేసుకోవాలి.. అనంతరం ఆ నంబర్‌కు వాట్సాప్‌లో ఊఎ మెసేజ్ పంపాలి. అప్పుడు కొన్ని ఆప్షన్స్ వస్తాయి.. అందులో అప్షనీసీబవ ూవతీలతిఇవ ను ఎంచుకోవాలి. ఒఖూఖీఅ ూవతీలతిఇవబ ఆప్షన్‌ను ఎంచుకుని..టిక్కెట్ బుకింగ్ ను ఎంపిక చేసుకుకోవాలి. అక్కడ ప్రయాణానికి సంబంధించిన వివరాలు (ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో) సమాచారం ఎంటర్ చేయాలి. అనంతరం ఆన్‌లైన్ పేమెంట్ చేస్తే టికెట్ బుక్ అవుతుంది.. అనంతరం వాట్సాప్‌కు టికెట్ మెసేజ్ కూడా వస్తుంది. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.వాట్సాప్ ద్వారా ఆర్టీసీ బస్ టికెట్లను బుక్ చేసుకోవచ్చని ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు బస్ స్టేషన్లు, రిజర్వేషన్ కౌంటర్లు, ఎంక్వైరీ కౌంటర్లు, బస్ స్టేషన్లతో పాటుగా అవసరమైన చోట స్టిక్కర్లు, బ్యానర్లు ప్రదర్శించనున్నారు. బస్సుల్లో కూడా స్టిక్కర్లు అంటించి వాట్సాప్ నంబర్ 9552300009 (మన మిత్ర) ద్వారా ఆర్టీసీ బస్సు టికెట్లు బుక్ చేసుకోవచ్చని ప్రచారం కల్పించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు భాషలలో వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. సంక్రాంతి సమయం కావడంతో ఎక్కువమంది ప్రయాణికులు వాట్సాప్ ద్వారా బస్ టికెట్లను బుక్ చేసుకునేలా ఆర్టీసీ అవగాహన కల్పిస్తోంది. మొత్తానికి ఆర్టీసీ బస్ టికెట్లు బుక్ చేసుకునే సేవలు కూడా వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చాయి.

# తగ్గని బంగారం జోరు...



ముంబై, డిసెంబర్ 18, (న్యూస్ పల్స్)రెండ్రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు మళ్లీ పుంజుకొని ఆల్ టైం రికార్డ్ స్థాయి వద్ద కొనసాగుతున్నాయి. నిన్న ఒక్కరోజే భారీగా తులం బంగారంపై రూ.650 పెరగ్గా.. ఇవాళ మళ్లీ అదే సీన్ రిపీట్ అయింది. బుధవారం నుంచి గురువారం మధ్య కూడా బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. దీంతో డిసెంబర్ 18 గురువారం ఉదయం ఆరు గంటలకు మార్కెట్‌తో 24 క్యారెట్ల తులం బంగారం రూ. 1,34,520 వద్ద కొనసాగుతుంది. బుధవారం ఉదయం రూ.650 పెరిగిన తర్వాత రూ. 1,34,510 గా ఉన్న తులం బంగారం ధర ఇవాళ ఉదయానికి తులంపై రూ. 10 పెరిగి ప్రస్తుతం రూ. 1,34,520 కొనసాగుతుంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతుంది.

ఇక బంగారం బాటలోనే వెండి కూడా నడుస్తోంది. నిన్న ఒక్క రోజే ఏకంగా కేజీ బంగారంపై రూ.11 వేలు పెరగ్గా.. బుధవారం నుంచి గురువారం మధ్యలో కాస్త స్వలంగా పెరిగి హాల్ టైం హైకి చేరుకున్నాయి. దీంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.2,08,100గా కొనసాగుతుంది. కాబట్టి దేశ వ్యాప్తంగా పలు నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,670 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,460 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,290 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,24,010 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,520 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,310 వద్ద కొనసాగుతోంది.

ఈ బంగారం ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం డాలర్ విలువ పడిపోవడమని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే డాలర్ విలువ అనేది విలువైన బంగారం, వెండి వంటి లోహాలను ప్రభావితం చేస్తుందట. ఈ కారణంగా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. కాబట్టి మీరు బంగారం కొనే ముందు ధరలను తెలుసుకోండి.

# బుల్లెట్ ట్రైన్ పై అప్ డేట్...

తిరుపతి, డిసెంబర్ 18, ఏపీ మీదుగా హైస్పీడ్ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. హైదరాబాద్ - బెంగళూరు మార్గంలో బుల్లెట్ రైలు నడపాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. అందులో భాగంగా ఈ మార్గంలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో మంగళవారం భూ పరీక్షలు నిర్వహించారు. ప్రతిపాదిత బుల్లెట్ రైల్వే లైన్ అనంతపురం జిల్లా మీదుగా వెళ్లే అవకాశం ఉండటంతో.. నిపుణులు పలుచోట్ల మట్టిని సేకరించి.. పరీక్షలు నిర్వహించారుఆంధ్రప్రదేశ్‌లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ఏపీలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. దక్షిణాదిలో పెద్ద నగరాలైన హైదరాబాద్ - బెంగళూరు, అలాగే హైదరాబాద్ - చెన్నై నగరాల మధ్య బుల్లెట్ రైలు నడపాలని కేంద్రం భావిస్తోంది. అందుకు అనుగుణంగా ఈ మార్గాల్లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. హైదరాబాద్ - బెంగళూరు బుల్లెట్ రైల్వే లైన్ ఏపీలోని అనంతపురం జిల్లా మీదుగా వెళ్తుంది. అలాగే హైదరాబాద్ - చెన్నై బుల్లెట్ రైల్వే లైన్ గుంటూరు జిల్లా మీదుగా వెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం అధికారులు కసరత్తు మొదలెట్టారుఅందులో భాగంగా అనంతపురం జిల్లాలో పరీక్షలు నిర్వహించారు. హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం భూసామర్థ్యాన్ని నిర్ధారించేందుకు అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం రోజున మట్టి పరీక్షలు చేశారు. అనంతపురం రూరల్ మండలం, బుక్కరాయసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలతో పాటుగా, సిద్దరాంపురం పరిసరాల్లో నిపుణుల బృందం మట్టి పరీక్షలు నిర్వహించింది. 40 పాయింట్ల వద్ద నుంచి మట్టి నమూనాలను సేకరించినట్లు సమాచారం.మరోవైపు దక్షిణాదిలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతిలను అనుసంధానం చేస్తూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గత కొంతకాలంగా కేంద్రానికి ప్రతిపాదిస్తున్నారు. ఈ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వే కూడా మొదలైందని ఇటీవల సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖపట్నంలో జరిగిన ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్ 2025లో భాగంగా చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దక్షిణ భారతదేశానికి కూడా బుల్లె?ట్ రైలు వస్తుందని చంద్రబాబు ఈ సందర్భంగా వెల్లడించారు. సర్వే కూడా పూర్తైందని.. హైదరాబాద్, చెన్నై, అమరావతి, బెంగళూరును కలుపుతూ దీనిని ఏర్పాటు చేస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు.ఈ నాలుగు నగరాల జనాభా కోట్లల్లో ఉందన్న చంద్రబాబు.. వీటిని అనుసంధానం చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌గా, అతిపెద్ద మార్కెట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బుల్లెట్ రైలు వస్తే దక్షిణాది ప్రాంత అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు మన దేశంలో తొలి బుల్లెట్ రైలును ముంబయి-అహ్మదాబాద్ మధ్య ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే దక్షిణాదిలోనూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేస్తే.. నాలుగు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని... వాణిజ్యం, వ్యాపారం. వర్తకం, సాంస్కృతిక, పర్యాటకంగా నాలుగు ప్రాంతాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

# క్షేత్ర స్థాయిపై జనసేన దృష్టి...

ఏలూరు, డిసెంబర్ 18, జనసేన సంచలన నిర్ణయాలను తీసుకుంటోంది. గతానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. క్షేత్రస్థాయి నుంచి బలపడాలని చూస్తోంది. జనసేన ఆవిర్భవించి పుష్కరకాలం అవుతోంది. 2014 ఎన్నికల నాటికి జనసేన ప్రకటన చేశారు పవన్ కళ్యాణ్. అయితే అప్పటికప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడం సాహసం అని భావించిన ఆయన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు. అయితే అలా ఈ పదేళ్లలో తొలుత అపజయాలు, ఆ తరువాత ఇప్పుడు ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం లభించింది. అయితే ఈ మొత్తం పరిణామ క్రమంలో ఆ పార్టీ క్షేత్రస్థాయిలో బలపడే ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు ఆ ప్రయత్నంలో ఉంది జనసేన. వార్డు, గ్రామ, పంచాయితీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేసింది.ప్రస్తుతం జనసేన కార్యదర్శిగా రామ్ తాళ్లూరి ఉన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం గా ఉండగా మరో ఇద్దరు మంత్రులుగా ఉన్నారు. 21 మంది ఎమ్మెల్యేలతో పాటు ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్సీలు సైతం కొనసాగుతున్నారు. అయితే ఇప్పుడు ఉన్నఫలంగా ఉన్న కమిటీలను రద్దు చేసింది జనసేన. మొన్ననే ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. అందుకే ఇప్పుడు ఉన్న కమిటీలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి వెంట నడిచిన వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కొత్తవారికి సైతం చోటిచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.జనసేన నాయకత్వం పై ఒక విమర్శ ఉండేది. క్షేత్రస్థాయిలో గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే చర్యలు చేపట్టడం లేదన్న అపవాదు ఉండేది. ఎంతవరకు పై స్థాయిలో ముందుకెళ్లడమే తప్ప కిందిస్థాయిలో పట్టించుకోవడంలేదని పవన్ కళ్యాణ్ పై ఎక్కువ మంది ఆవేదనతో ఉండేవారు. కానీ ఇప్పుడు గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. ప్రతి వార్డుకు ఇన్చార్జి తో పాటు గ్రామ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను నియమించడం ద్వారా జనసేనకు స్పష్టమైన బలం ఉంచుకునేలా చూస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో జనసేనకు ఓట్ల పరంగా మెరుగైన శాతం దక్కింది. సీట్ల పరంగా కూడా శతశాతం విజయం దక్కించుకుంది. అందుకే ఈసారి ఓట్లు పెరగాలి.. సీట్లు పెరగాలని ఆలోచన చేసి కమిటీలను ఏర్పాటు చేసినట్లు స్పష్టం అవుతోంది.

టార్గెట్ జగన్ కంటిన్యూ....

పవన్.. ప్రసంగాలతో రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. జనసేన ఆవిర్భావం నుంచి ఇప్పుడు డిప్యూటీ సీఎం వరకు.. ప్రసంగం ఏదైనా సరే.. ఎప్పుడైనా సరే.. సూటిగా, సుత్తిలేకుండా.. కౌంటర్‌కు ఎన్‌కౌంటర్ అన్నట్లుగా ఆయన మాటలు వినిపిస్తుంటాయ్. ఇప్పుడు కూడా అలానే వినిపిస్తున్నాయ్. ప్రత్యర్థి పార్టీకి కౌంటర్‌లు ఇవ్వడమే కాదు.. కూటమి పార్టీల ఐక్యతపై జరుగుతున్న ప్రచారానికి తన మార్క్ ఆన్సర్లు ఇస్తున్నారు పవన్. వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ మరింత ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు కనిపిస్తున్నారా అంటే.. వరుస పరిణామాలు అవును అనేలా అనిపిస్తున్నాయనే చర్చ జరుగుతోంది. పవన్ ప్రతీ ప్రసంగంలోనూ.. ఆచితూచి మాటలు, స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఐతే అక్కడ ఆయన మాట్లాడిన మాటలు.. రాజకీయంగానే కాదు.. పరిపాలనా పరంగానూ ఆసక్తి రేపుతున్నాయ్. పోలీసు వ్యవస్థను బెదిరించే ధోరణిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని పవన్ అన్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరిపైనా ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులపై జగన్ చేసిన వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ.. అలాంటి ప్రకటనలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని పవన్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు ఎలాంటి సమస్య వచ్చినా కూటమి సర్కార్ అండగా ఉంటుందన్న భరోసా ఇచ్చారు. దీంతో ఇప్పుడు కొత్త చర్చ స్టార్ట్ అయింది. అంటే.. జగన్ ప్రతీ మాటను పవన్ సునిశితంగా పరిశీలిస్తున్నారా.. ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తూ కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నారా అనే చర్చ జరుగుతోంది.జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇవ్వడమే కాదు.. పవన్ ప్రసంగాన్ని చూసినప్పుడు కొన్ని ఆసక్తికర అంశాలు కనిపిస్తున్నాయ్. సీఎం చంద్రబాబుతో పాటు.. మంత్రి నారా లోకేశ్‌ను కూడా ఈ మధ్య తన ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు పవన్. ప్రభుత్వానికి అన్ని జిల్లాలు ఒక్కటేనని.. ఐతే ముఖ్యమంత్రికి ఎంత ప్రేమ లేకపోతే సత్యసాయి జిల్లాకు పరిశ్రమలు తెచ్చారు.. ఎంత అభిమానం లేకపోతే ప్రకాశం జిల్లాకు ఏఏఓ ప్రాజెక్టు ఇచ్చారంటూ చంద్రబాబు తీరును ప్రశంసించారు. అదే సమయంలో మంత్రి లోకేశ్ ప్రస్తావన తీసుకువచ్చారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన వేడుకలో.. లోకేశ్ లేకపోవటం పెద్ద లోటు అంటూ చెప్పుకొచ్చారు. ఇలా ఒక రకంగా కూటమి పార్టీల మధ్య మంచి సఖ్యత ఉంది.. ఒకరికొకరం సహకరించుకుంటున్నాం అనే సంకేతాలను కూడా తన ప్రసంగాల ద్వారా పార్టీ కేడర్‌లోకి పంపుతున్నారు పవన్. మరో పదిహేనేళ్లు కూటమిదే అధికారం అనే మాట విషయంలో ఎంత స్ట్రాంగ్ ఉన్నాననేది కూడా.. తన ప్రసంగాలతో చెప్తున్నారు పవన్.అప్పుడు విపక్ష నేతగా అయినా.. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా అయినా.. పవన్ మాటలో వేడి తగ్గలే.. తగ్గేదే లే అని జనసేన కార్యకర్తలు అంటున్నారు. ఇదంతా ఎలా ఉన్నా.. పవన్ కళ్యాణ్ ప్రతి మాటను లెక్కచేసి మాట్లాడుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది.

కూటమిలోని ప్రధాన నేతల మధ్య ఎలాంటి దూరం ఏర్పడకుండా చూసుకోవాలన్న ఆలోచన ఆయన మాటల్లో ప్రతిబింబిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. అదే సమయంలో ప్రత్యర్థుల వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండే వ్యూహం కూడా ఈ ప్రసంగంలో కనిపిస్తోందన్న చర్చ కొనసాగుతోంది.

# ఇక రయ్ రయ్..
# టోల్‌గేట్లు ఉండవ్..

ముంబై, డిసెంబర్ 18, (న్యూస్ పల్స్)వాహనదారులకు ఇది గుడ్ న్యూస్. ఇక మీరు వాహనంపై వెళ్లేటప్పుడు టోల్ గేట్ల దగ్గర ఆగాల్సిన అవసరం లేదు. ఇక రయ్ రయ్ అంటూ నాన్ స్టాప్‌గా దూసుకెళ్లిపోవచ్చు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ ద్వారా కూడా నగదు అవసరం లేకుండా డైరెక్ట్‌గా టోల్ ఫీజు చెల్లించే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల టోల్ గేట్ వద్ద వేచిచూసే సమయం భారీగా తగ్గింది. అయినా పండుగల రద్దీ సమయంలో వాహనదారులు ఎక్కువగా ఉంటారు. ఇలాంటి సమయంలో ఫాస్టాగ్ స్కానర్ ద్వారా పేమెంట్ ప్రక్రియ పూర్తి చేసుకుని వెళ్లాలంటే ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. ఇప్పుడు దీనికి కూడా చెక్ పడింది. ఇక మీరు టోల్ గేట్ల దగ్గర ఒక్క నిమిషం కూడా ఆగాల్సిన అవసరం ఉండదు.ఫాస్టాగ్ ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ ఆధారిత మల్టీ లేన్ ఫ్రీ ఫ్లో టోల్ కలెక్షన్ సిస్టమ్ త్వరలో రాబోతుంది. ఈ సిస్టమ్ ద్వారా టోల్ గేట్ దగ్గర ఆగాల్సిన అవసరం ఉండదు. రోడ్లపై కొన్ని చోట్ల కెమెరాలతో కూడిన ప్రత్యేక స్ట్రక్చర్లు ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు నెంబర్ ప్లేట్లను స్కాన్ చేసి ఆటోమేటిక్‌గా టోల్ కట్ అయ్యేలా చేస్తాయి. దీని వల్ల మీరు ఒక్క నిమిషం కూడా ఎక్కడా ఆగే పని ఉండదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 11 టోల్ ప్లాజాల్లో ఈ తరహాలో పేమెంట్స్‌ను స్వీకరిస్తున్నారు. త్వరలో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చే అవకాశముంది.ఆటోమేటిక్ పేమెంట్స్ స్వీకరించే కాంట్రాక్ట్‌ను పలు టోల్ ప్లాజాల వద్ద జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ దక్కించుకుంది. ఈ మేరకు ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. డెడికేటెడ్ షార్ట్-రేంజ్ కమ్యూనికేషన్‌తో పాటు డియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్, గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ టెక్నాలజీలతో కలిసి ఈ కొత్త టోల్ వ్యవస్థ పనిచేస్తుంది. రానున్న రోజుల్లో ఈ కొత్త టోల్ వ్యవస్థ దేశవ్యాప్తంగా అమల్లోకి రానుందని తెలుస్తోంది. దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా కానుంది.

# జగన్ ను చుట్టుముట్టిన అగ్రిగోల్డ్ బాధితులు

విజయవాడ, డిసెంబర్ 18, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లోకి వస్తున్నారు కూడా. నిన్ననే విజయవాడలో ఇల్లు కూల్చివేత బాధితులను పరామర్శించారు. రేపు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ను కలవనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది. అలా సేకరించిన సంతకాలను ఏపీ గవర్నర్కు నివేదించనున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ప్రజా ఉద్యమాల దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు అని అర్థం అవుతోంది. కానీ ఆయనకు మునుపటి మాదిరిగా స్వేచ్ఛ ఉండే పరిస్థితి లేదు. ఎందుకంటే

ఆయన ఐదేళ్లు పాలించారు. ప్రజలకు ఎన్నో రకాల హామీలు ఇచ్చారు. అందులో కొన్ని హామీలను మాత్రమే తీర్చగలిగారు. మిగతా వాటి విషయంలో మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవని తెలుస్తోంది. ప్రధానంగా అగ్రిగోల్డ్ సమస్య. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రధాన కారణం అగ్రిగోల్డ్ బాధితులు. అప్పట్లో లక్షలాది మంది బాధితులు ఉండేవారు. పెద్ద ఎత్తున డిపాజిట్లు కట్టారు. కానీ అగ్రిగోల్డ్ యాజమాన్యం చేతులెత్తేసింది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు చేస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్దిపాటి మొత్తాన్ని బాధితులకు అందించి ఐదేళ్లపాటు కాలం గడిపేశారు. పైగా అదే అగ్రిగోల్డ్ భూములను వైసీపీ నేతలు కొనుగోలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో మైనస్ అవుతోంది. విజయవాడ తో పాటు పరిసర ప్రాంతాల్లో జగన్ పర్యటిస్తే ఇదే ప్రాధాన్య అంశంగా మారుతోంది. నిన్ననే జగన్మోహన్ రెడ్డి విజయవాడలోపర్యటించారు. ఇల్లు కూల్చివేతకు సంబంధించి బాధితులను పరామర్శించారు. ఆ సమయంలో ఓ మహిళ జగన్మోహన్ రెడ్డి వద్దకు వినతిపత్రంతో వచ్చింది. ఇల్లు కూల్చివేత బాధితురాలు అని భావించి జగన్మోహన్ రెడ్డి ఆమె గోడును తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే అగ్రిగోల్డ్ బాధితురాలు అని చెప్పడంతో తరువాత చూద్దాంలే అంటూ అక్కడ నుంచి పంపించేశారు. టాపిక్ డైవర్ట్ అవుతుందని చెప్పి ఆమెను పంపించడం విశేషం.

అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గతంలో ప్రతిపక్షాల విషయంలో ఇలాంటి మైండ్ గేమ్ లే ఆడాయి. అప్పట్లో నేతలు ప్రజాక్షేత్రంలోకి వస్తే ఏవేవో నిలదీత లకు ప్లాన్ చేసేది. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వస్తుంటే ప్రజలు గతాన్ని తవ్వే అవకాశం ఉంది. అప్పుడు టాపిక్ డైవర్ట్ అంటే కుదిరే పని కాదు. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి విషయంలో ఆయన తమ విషయంలో ఆడిన మైండ్ గేమ్ ను ప్రతిపక్షాలు సైతం ప్రయోగిస్తాయి. అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉండాల్సిందే.

జగన్ గేర్ మార్చాల్సిందేనా

పార్టీ పెట్టినప్పటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొని..జైలుకే వెళ్లినా తగ్గకుండా నిలబడిన నాయకుడిగా తమ అధినేతకు ఎలివేషన్ ఇచ్చుకుంటుంటారు ఫ్యాన్ పార్టీ నేతలు. కానీ 2024లో ఓడినప్పటి నుంచి వైసీపీ అధినేత ఫేస్ చేస్తున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఓ వైపు ఘోర ఓటమి..మరోవైపు లీడర్ల అరెస్టులు..ఇంకోవైపు తమ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై దర్యాప్తులు..ఇలా అన్నీ చుట్టుముట్టడంతో ఫ్యాన్ పార్టీ క్యాడర్ కాస్త నిరాశ, గందరగోళ పరిస్థితుల్లో ఉంది. నియోజకవర్గాల్లో లీడర్లు యాక్టీవ్‌గా లేకపోవడం ఒక సమస్య అయితే..మాజీ సీఎం జగన్ ప్రజాక్షేత్రంలోకి రాకపోవడంతో ఇప్పటికీ బౌన్స్ బ్యాక్ అవుతామో లేదోనన్న డైలమా వైసీపీ శిబిరంలో కనిపిస్తోందట. మరోవైపు వివేకా హత్య కేసు వెంటాడుతూనే ఉంది. లిక్కర్ స్కామ్ కేసు మధనపెడుతోంది. తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్, పరకామణి కేసు ఎప్పుడు ఏ టర్న్ తీసుకుంటుందో ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందోనన్న టెన్షన్ అయితే వదలట్లేదు. వైసీపీ అంతర్గతగా ఇన్ని సమస్యలు ఫేస్ చేస్తున్న క్రమంలో కూటమి దూకుడు పెంచుతోంది.

ప్రత్యేకంగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పార్టీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రభుత్వ పరంగా సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ..ఇంకోవైపు పెద్ద పెద్ద ప్రాజెక్టులను ఏపీకి తెచ్చేందుకు ట్రై చేస్తూ..ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్‌ను క్రియేట్ చేసుకుంటున్నారు.

అటు పార్టీ పరంగా కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం..పెండింగ్ నామినేటెడ్ పోస్టుల భర్తీ ఇలా అన్నింటిని క్లియర్ చేసి.. రెండేళ్ల పాలన పూర్తయ్యే సరికి ఇంకా స్పీడ్ పెంచాలని డిసైడ్ అయ్యారట. బలమైన ఈక్వేషన్లు..సామాజిక వర్గాలను తమ వెంటే నడిచేలా వ్యూహరచన చేస్తున్నారట. ఇలాంటి సిచ్యువేషన్‌లో అపోజిషన్ వైసీపీ పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. ఇప్పటికిప్పుడు పార్టీలో మరిన్ని మార్పులు తెస్తారా.? జగన్ తన తీరును ఇంకా మార్చుకుని జనంలోకి వస్తారా.? అనేది ఉత్కంఠ రేపుతోంది. టీడీపీ పరంగా చంద్రబాబు దూకుడు అలా ఉంటే..ఇన్నాళ్లు వైసీపీని పల్లెత్తు మాట అనడానికి కూడా ఇష్టపడని బీజేపీ..అటాక్ మోడ్‌లోకి వెళ్తామంటోంది. ఎన్డీయేకు ఏపీలో కూటమి చాలా ముఖ్యం. రాజకీయంగా వైసీపీ అవసరం అయితే అంతగా ఉండకపోవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ అధినేత జగన్‌తో బీజేపీ పెద్దలకు ఇంటర్నల్‌గా ఉన్న సన్నిహిత సంబంధాలే ఏపీలో కూటమి పెద్దలను కాస్త కలవరపెట్టాయట. లేటెస్ట్‌గా ప్రధాని మోదీ కామెంట్స్‌తో క్లియర్ కట్ క్లారిటీ వచ్చిందని అంటున్నారు. ఏపీ ఎంపీలతో మోదీ మాట్లాడుతూ వైసీపీని గట్టిగా టార్గెట్ చేయాలని చెప్పినట్లు మాట్లాడుకుంటున్నారు. దీంతో వైసీపీ మీద బీజేపీ జాతీయ నాయకత్వమే దూకుడు పెంచడానికి రెడీగా ఉందన్న సంకేతాలు పంపించారని అంటున్నారు.

దాంతో బీజేపీ, వైసీపీ చీకటి దోస్తీ అంటూ నడుస్తున్న ప్రచారానికి చెక్ పెట్టినట్లేనన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటిదాకా మోదీ వైసీపీని పెద్దగా టార్గెట్ చేయలేదు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశంలో పొలిటికల్ ముఖచిత్రం మారుతోంది. ఏపీలో కూడా బీజేపీకి ఒక క్లారిటీ వచ్చిందని అంటున్నారు. వైసీపీని టార్గెట్ చేయకపోతే బీజేపీని కూటమి పార్టీలు స్ట్రాంగ్‌గా బిలీవ్ చేసే పరిస్థితి ఉండదు. అందుకే ఏపీలో కూటమి పార్టీలకు క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చేందుకే..వైసీపీ విషయంలో బీజేపీ స్ట్రాంగ్ రియాక్ట్ అవ్వాలని డిసైడ్ అయ్యిందంటున్నారు. ఇప్పటికైనా వైసీపీ అధినేత గేర్ మారుస్తారా.? లేక ఇలాగే వెయిట్ అండ్ సీ లైన్‌లోనే ఉంటారా.? అనేది ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఇచ్ఛాపురంలో కొత్త నేత కావలెను..

శ్రీకాకుళం, డిసెంబర్ 18, ఏపీ రాజకీయాల్లో ఇచ్చాపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. గేట్ వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే కాదు.. ఇది పాదయాత్రలకు పెట్టింది పేరు. ఏ నేత పాదయాత్రలు స్టార్ట్ చేసినా.. ఇక్కడి నుంచే.. ఇక్కడితో షెడ్యూల్ చేసుకుంటారు. దీంతో పొలిటికల్ సర్కిల్స్‌లో ఇచ్చాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్‌టాపిక్‌గానే ఉంటుంది. నిజానికి ఇచ్చాపురంలో వైసీపీకి ఎప్పుడూ ఎదురుదెబ్బలే తగులుతున్నాయ్. గత మూడు సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇక్కడ విజయం సాధించలేకపోయింది. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా.. అక్కడ ఫ్యాన్ పార్టీ జెండా ఎగరడం లేదు. ఐతే వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రికార్డును బ్రేక్ చేయాలని.. ఇచ్చాపురం అడ్డాలో పార్టీ జెండా ఎగురవేయాలని వైసీపీ ఫిక్స్ అయింది. దీనికోసం ఎలాంటి మార్పులకైనా, రిపేర్లకైనా సిద్ధంగా కనిపిస్తోంది. ఇచ్చాపురం నుంచి టీడీపీ నుంచి బెందాళం అశోక్ కుమార్.. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి.. ఇచ్చాపురం నియోజకవర్గం టీడీపీకి కంచుకోటలా ఉంది. అంతకుముందు.. కాంగ్రెస్సేతర అభ్యర్థులే అక్కడ విజయం సాధించారు. ఐతే వైసీపీ ఆవిర్భావం తర్వాత.. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ఆ పార్టీకి మారింది. టీడీపీ ఓటు బ్యాంక్ మాత్రం చెక్కు చెదరలేదు. 2014 ఎన్నికల్లో ఇచ్చాపురంలో వైసీపీ తరపున నర్తు రామారావు బరిలో దిగి ఓడిపోయారు. దీంతో 2019 ఎన్నికల్లో పిరియా సాయిరాజ్‌ను పోటీకి దింపింది వైసీపీ. ఆయన కూడా 7వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. దీంతో 2024 ఎన్నికల ముందు.. సాయిరాజ్‌ను సమన్వయకర్తగా తప్పించిన వైసీపీ.. ఆ బాధ్యతలను ఆయన సతీమణి పిరియా విజయకు అప్పజెప్పింది. అయినా వైసీపీకి నిరాశే మిగిలింది. 2024 ఎన్నికల్లో 39వేలకు పైగా ఓట్ల తేడాతో పిరియ విజయ ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం సాధించాలని పట్టుదలతో కనిపిస్తున్న వైసీపీ.. కొత్త అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. దీనికోసం క్షేత్రస్థాయిలో కసరత్తులు కూడా మొదలుపెట్టిందని టాక్. సామాజికవర్గాల వారీగా అన్ని రకాల లెక్కలు పక్కాగా అమలు చేసినా.. వైసీపీకి గత ఎన్నికల్లో కలిసి రాలేదు. జనాభాపరంగా ఇచ్చాపురం నియోజకవర్గంలో రెడ్డిక సామాజికవర్గంతో పాటు.. యాదవ, కాళింగ, అగ్ని కుల క్షత్రియ వర్గాల ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వైసీపీ హయాంలో యాదవ సామాజికవర్గానికి చెందిన నర్తు రామారావుకి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టిన జగన్.. ఆ వర్గానికి అండగా నిలిచారు. ఇక కాళింగ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సతీమణి విజయమ్మకి.. బీసీ కోటా జడ్పీ చైర్‌పర్సన్‌గా చాన్స్ అచ్చారు. పైగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇక రెడ్డి సామాజికవర్గానికి చెందిన శ్యామ్ ప్రసాద్ రెడ్డిని.. సిడాప్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఇలా అన్ని సామాజికవర్గాలకు జగన్ అవకాశం ఇచ్చినా.. నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో.. ఇచ్చాపురంలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. వచ్చే ఎన్నికల్లో ఇచ్చాపురంలో విజయం కోసం వైసీపీ పక్కాగా వ్యూహాలు అమలు చేస్తోంది. నేతల మధ్య కోఆర్డినేషన్ లేకపోవడమే.. ఓటమికి కారణంగా వైసీపీ అధిష్టానం గుర్తించిందని తెలుస్తోంది. దీంతో ఇంచార్జిని మార్చే ఆలోచనలో ఉందట. పార్టీ వర్గాలు సహకరించడం లేదని పిరియా సాయిరాజు దంపతులు.. వైసీపీ బాస్ దగ్గర మొర పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఇచ్చాపురం పార్టీకి ట్రీట్‌మెంట్ మొదలుపెట్టిన జగన్.. నియోజకవర్గ నేతలతో సంప్రదింపులు మొదలుపెట్టారని తెలుస్తోంది. కొత్త నేత కోసం వేట మొదలుపెట్టారని టాక్. సామాజిక సమీకరణాలుతో పాటు అంగబలం, అర్థబలం ఉన్న నేతలు కోసం సెర్చ్ చేస్తున్నారు. ఇప్పటికే అనేకమంది నేతలు.. అధిష్టానం ముందు తమకి నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకుంటున్నారని తెలుస్తోంది. మరి అధినేత ఎవరి వైపు మొగ్గు చూపుతారో చూడాలి.

# ఇక సర్కారీ మెట్రో..

హైదరాబాద్, డిసెంబర్ 18, హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించడంలో భాగంగా మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో హోల్ సెల్ ఇండియా హైదరాబాద్ దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ. 2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టి భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందు వల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టి సీఎండీ అన్నారు. 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ. 2,100 కోట్లు బకాయి ఉందని ఆయన గుర్తు చేశారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు

# సీతాగొందిలో ఉద్రిక్తత పోలీసులపై రాళ్ల దాడి

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీతాగొంది గ్రామ పంచాయతీ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో బుధవారం సాయంత్రం గ్రామస్థులు, పోలీసుల మధ్య ఘర్షణ నెలకొంది. ఓట్ల లెక్కింపులో వివాదం తలెత్తడంతో ఆందోళనకు దిగిన గ్రామస్థులను చెదరగొట్టేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో గ్రామస్థులు పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వడంతో రెండు పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఘటనలో ఎస్ఐ పురుషోత్తం తలకు గాయాలయ్యాయి. అలాగే గ్రామస్థులను చెదరగొట్టే ప్రయత్నంలో ఓ వ్యక్తి మురికి కాలువలో పడటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు. గురువారం ఉదయం కుడా గ్రామంలో పోలీసులు భారీగా మోహరించారు.

# పంచాయితీ విన్నర్ కాంగ్రెస్

హైదరాబాద్, డిసెంబర్ 18, తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజేతగా నిలిచింది. 12వేలకుపైగా పంచాయతీల్లో సర్పంచ్ పదవులు, వార్డు సభ్యుల పదవుల కోసం ఎన్నికలు జరిగాయి. అనేక సవాళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ భారీ విజయాలు సాధించింది. 55 శాతం వరకూ పంచాయతీల్లో అంటే దాదాపుగా 7వేలకుపైగా పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు విజయం సాధించారు. మరో ఆరేడు వందల పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ గెలిచారు. వారంతా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ..కాంగ్రెస్ సాధించిన పంచాయతీల్లో సగం సాధించింది. బీజేపీ మరీ తీసికట్టుగా ఏమీ లేదు. పర్వాలేదనుకునే స్థాయిలోనే పంచాయతీలను సాధించింది. అంతిమంగా కాంగ్రెస్ పార్టీ విన్నర్ గా నిలిచింది. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో వచ్చిన విజయంతో ధైర్యం తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించేసింది. బీసీ రిజర్వేషన్ల అంశం పెద్దగా ఎన్నికల్లో టాపిక్ కాకుండా ఎన్నికలు జరిపించేసింది. నిజానికి స్థానిక ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే నిర్వహిస్తామని గతంలో వాగ్దానాలు చేశారు. అలాంటి అవకాశం లేదని తేలడంతో కోర్టుకు ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. భారీగా అధికార వ్యతిరేకత ఉందని జరిగిన ప్రచారం మాత్రమే కాదు.. యూరియా సమస్య సహా చాలా అంశాలు కాంగ్రెస్ కు ఇబ్బందికరంగా మారాయి. పొరపాటున గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎక్కువ పంచాయతీలు సాధిస్తే అది భవిష్యత్ లో చాలా ఇబ్బందికరం అయ్యేది . కానీ కాంగ్రెస్ ఆ గండాన్ని గట్టెక్కింది. భారత రాష్ట్ర సమితి క్యాడర్ చేతులు ఎత్తేయకపోవడం ఆ పార్టీ పెద్దల్ని సంతృప్తి పరిచిందని అనుకోవాలి. అధికారంలో లేకపోతే పనులు చేయించుకోలేమన్న కారణం చెప్పి బలమైన గ్రామ స్థాయి నేతలంతా పార్టీ మారిపోయి ఉంటే బీఆర్ఎస్ పార్టీ పరువు పోయేది. కానీ మెజార్టీ నేతలు పార్టీ మారలేదు. గ్రామాల్లో రెండు వర్గాలు బలంగా ఉండటం దీనికి కారణం. ఇలాంటి పరిస్థితితో బీఆర్ఎస్ మద్దతుదారులు గట్టిగా పోరాడారు. బలమైన నేతలు ఉన్న చోట.. బీఆర్ఎస్ నేతలు తమ సర్పంచ్ అభ్యర్థులకు ఆర్థికంగా కూడా సాయం అందించారు. ఇది కలసి వచ్చింది. ఎలా చూసినా.. భారత రాష్ట్ర సమితి జావ కారిపోలేదు. గట్టిగానే పోరాడి నిలబడింది. ఇది రాబోయే రోజుల్లో పోరాటానికి సరిపోతుంది. గ్రామ స్థాయిలో ఎప్పుడూ బలంగా లేని బీజేపీ ఈ సారి కొన్ని జిల్లాల్లో మంచి ఫలితాలు చూపించింది. బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి ఉన్న నిర్మల్ జిల్లాలో ఇతర పార్టీల కన్నా ఎక్కువ సీట్లు సాధించింది. అ ల ా ే గ ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి చోట్ల ఏకపక్షంగా కాకపోయినా కొన్ని మంచి ఫలితాలు సాధించారు. ఐదారు వందల పంచాయతీల్లో బీజేపీ మద్దతుదారులు అయిన సర్పంచ్‌ల విజయం సాధించారంటే చిన్న విషయం కాదు. కానీ బీజేపీ ఇచ్చుకున్న హైప్‌కు.. ఆ తర్వాత వచ్చిన ఫలితాలకు మాత్రం పొంతన లేదు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలోనూ విజేతగా నిలిచింది. రెండేళ్ల పాలన తర్వాత జరిగిన ఈ ఎన్నికలు ఆ పార్టీ నాయకత్వానికి మోరల్ సపోర్టుగా ఉంటాయి. రేవంత్ రెడ్డి స్థానానికి మరింత బలం చేకూర్చాయి.

వి జ య ం వె న ు క వ్యూహం- సీఎం ఇమేజ్, సమన్వయం

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘన విజయానికి కేవలం ప్రభుత్వ పాలన మాత్రమే కారణం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత ఇమేజ్ కూడా దోహదపడిందని గాంధీ భవన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సీఎం నాయకత్వానికి తోడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య ఉన్న పటిష్టమైన సమన్వయమే ఈ మంచి ఫలితాలను సాధించి పెట్టిందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి పరిపాలన విధానానికి పల్లె ప్రాంతాల ప్రజలు పట్టం కట్టిన విషయం ఈ ఫలితాల ద్వారా స్పష్టమవుతోందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో అధికారాన్ని కెలుచుకోవడానికి ప్రధానంగా సంక్షేమ పథకాలే బాసటగా నిలిచాయని అభిప్రాయం బలంగా పార్టీలో వ్యక్తమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, పేద ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలను అమలు చేయడం ప్రజలను కాంగ్రెస్ వైపు మొగ్గు చూపించింది. ముఖ్యంగా పేదలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రతిష్టాత్మక పథకాలు, వీటితోపాటు రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, సన్న ధాన్యానికి ఐదు వందల రూపాయల బోనస్ వంటి వ్యవసాయ అనుకూల విధానాలు అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా ఓటర్లను ప్రభావితం చేశాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ పథకాల ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగి, పంచాయతీల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయని అంటున్నారు. ఒకట్రెండు జిల్లాల్లో మినహా రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆధిక్యం సాధించడం ద్వారా కాంగ్రెస్ తన పట్టును బలంగా రుజువు చేసుకుంది. ఈ విజయం పల్లె ప్రాంతాల్లో కాంగ్రెస్ గట్టిగా పాగా వేయగలిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు చేసింది. ఆ రెండు పార్టీలు కలిసినప్పటికీ 30 శాతం సీట్లు దక్కలేదని ఇది ప్రతిపక్షాలపై ప్రజలకు విశ్వాసం లేదని చెప్పడానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విశ్లేషిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులపై కాంగ్రెస్ తన విశ్లేషణ వినిపిస్తోంది. స్వతంత్రంగా గెలిచిన వారిలో 90 శాతం మంది కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని అంటోంది. రెండు వేలకుపైగా గ్రామాల్లో రెబెల్స్ పోటీ చేశారని, గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఉన్న ప్రజాదరణకు ఇదే నిదర్శనమని అంటున్నారు. ప్రస్తుతం గెలిచిన ఈ స్వతంత్రుల్లో ఎక్కువ మంది కాంగ్రెస్ గూటికి వస్తారని చెబుతోంది. వారి రాకతో 75 శాతానికిపైగా పంచాయతీలు తమ పార్టీవే అవుతాయని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు చేస్తున్న కృషి, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా మంత్రివర్గం పని చేస్తుండటం కూడా ఈ విజయానికి కారణాలని టీపీసీసీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# కేటీఆర్‌కు కవితపై ప్రేమ ఎంత ఉందా..లేదా?



హైదరాబాద్, డిసెంబర్ 18, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా కవితను టార్గెట్ చేసుకుని తమ పార్టీకి ఎంత నష్టం చేయాలో అంత నష్టం చేస్తోంది. కొత్తగా కేటీఆర్ కు కవితపై ప్రేమ ఉందా లేదా అన్న డిబేట్ ను ప్రారభించింది. అంత అవసరం ఏముందో కానీ.. జాగృతి సోషల్ మీడియా గట్టిగానే కౌంటర్ ఇస్తూ.. విషయాన్ని పెద్దది చేస్తున్నారు.కవిత ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనను బీజేపీ జైల్లో పెడితే కేటీఆర్ కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ఆరోపణలకు బీఆర్ఎస్ సోషల్మీడియా ఉలిక్కిపడి స్పందించింది. కవితను అరెస్టు చేయడానికి వచ్చినప్పుడు కేటీఆర్ అడ్డం పడ్డారని అప్పటి వీడియోలు చూపిస్తున్నారు. కానీ జాగృతి సోషల్ మీడియా మాత్రం అదంతా డ్రామానేనని.. కవితను త్వరగా జైలుకుపంపాలని ఈడీకి చెప్పారని.. జైలుకు తీసుకెళ్లేందుకు కారులో ఎక్కించుకున్న తరవాత హరీష్ రావు,కేటీఆర్ నవ్వుకున్నారని వీడియోలు పెట్టారు. కేటీఆర్ఎప్పుడూ కవితపై ప్రేమాభిమానాలు చూపించలేదని అంటున్నారు.జాగృతి కార్యకర్తలు కొత్త కొత్త విషయాలు బయట పెడుతూండటంతో.. కేటీఆర్ మొదటి నుంచి కవితపై అంత సానుకూలంగా లేరన్నప్రచారం ప్రారంభమవుతోంది. కేటీఆర్ తన సోదరిపై ఎంతో ఆప్యాయంగా ఉంటారని నమ్మించేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా తంటాలు పడుతోంది. కానీ ఇలాంటి చర్చ పెట్టి కేటీఆర్ పై కొత్త అనుమానాలు రేకెత్తించడంలో మాత్రం.. బీఆర్ఎస్ సోషల్ మీడియా సక్సెస్ అయింది. ఇదంతా ఆ పార్టీకి అవసరం లేని వివాదాలు తెచ్చి పెట్టడానికి తప్ప దేనికీ ఉపయోగపడవు.

# కమలంలో లీకు వీరులు ఎవరు...


హైదరాబాద్, డిసెంబర్ 18 "మోదీతో విందులో జరిగిన చర్చల్ని బయటపెట్టిన వారెవరు?. మోదీ బయటకు చెప్పవద్దనిచెప్పారు?. బయటకు చెప్పిన వారిపై చర్యలు తీసుకుంటాం"..అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఆవేశపడ్డారు. ఆయన అలా అన్నారు కానీ ఆ సమావేశంలో మోదీ ఎం చెప్పారో ఆయన కూడా ఈ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఒడిషాలో బలమైన నేతలు లేరు కానీ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు.తెలంగాణ బీజేపీ రాను రాను కుంచించించుకుపోతోంది. దానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న చోట ఆ పార్టీకి మంచి ఫలితాలు వస్తున్నాయి. కానీ తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న చోట కూడా భారీ విజయాలు దక్కించుకోలేకపోతోంది. ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. వారంతా మంచి మెజార్టీలతో గెలిచారు. కానీ పంచాయతీ ఎన్నికలను పట్టించుకోవడం లేదు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి కన్నా హుజూరాబాద్ పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇతర ఎంపీలూ అంతే.ఎవరికి పదవి ఇస్తే ఎవరు అసంతృప్తికి గురవుతారోనన్న ఉద్దేశంతో అందర్నీసమానంగా ఉంచుతూ.. ప్రధాన పదవులకు పెద్దగా పోటీ పడని రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఈ నియామకాన్ని బీజేపీ నేతలు వేరేగా తీసుకున్నారు. అసలు పని చేయడం మానేసారు. కొంత మంది అడ్వాంటేజ్ గా తీసుకున్నారు. తెలంగాణ బీజేపీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ తో పాటు డీకే అరుణ, రఘునందన్ రావు లాంటి వాళ్లు ఉన్నారు. అందరూ ఎప్పుడూ ఒక్క మాట మీద లేరు. ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా అధ్యక్ష పదవి వచ్చి ఉంటే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది. ఇప్పుడు రామచంద్రరావు చెప్పిన మాట వినరు. పార్టీ తరపున పోరాటం చేయరు. దీంతో హైకమాండ్ రామచంద్రరావు నియామకంలో చేసిన ప్రయోగం రివర్స్ అయినట్లయింది.బండి సంజయ్ నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉండేది. కానీ ఆయన ఎదుగుదల చాలా మందికి నచ్చలేదు. అందుకే నియంత్రించారు. చివరికి ఇప్పుడు అటూ ఇటూ కాకుండా అయిపోయింది. అటు ఈటలను ప్రోత్సహిస్తే బండి సంజయ్ ఒప్పుకోరు. బండి సంజయ్ ను ప్రోత్సహిస్తే ఈటల, కిషన్ రెడ్డి అంగీకరించరు. పార్టీ నేతల మధ్య ఏ మాత్రం సరిపడని ఈ రాజకీయాన్ని మోదీ ఎంతో కాలం సహించే అవకాశం లేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడకపోతే ఆయన కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీ.. మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు రావడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్‌గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా మోదీ ఆదేశించినా పట్టించుకోకపోవడం విచారకరం అంటూ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. లీకులు ఇచ్చిన ఎంపీలెవరో మీడియా ప్రతినిధులు చెప్తే.. వారిపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

ఐతే ఇక్కడే కొత్త చర్చ జరుగుతోంది. మోదీతో మీటింగ్ వివరాలు బయటపెట్టిన వాళ్లను మెంటల్‌గాళ్లు అంటూ కిషన్ రెడ్డి సంభోదించారంటే.. విషయం ఎంత సీరియస్సో.. జాతీయ నాయకత్వం ఎలాంటి తీరుతో ఉందో అర్థం అవుతుందనే చర్చ.. సొంత పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.ఇదంతా ఎలా ఉన్నా.. మోదీ సమావేశ విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీగా మారింది. ప్రధానితో సమావేశం అయిన వారిలో.. తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ఎంపీలు కూడా ఉన్నారు. ఇందులో సమావేశ వివరాలను బయటపెట్టాల్సిన అవసరం ఎవరికి ఉందన్న దానిపై ఆరా తీస్తున్నారని తెలుస్తోంది. కర్ణాటక, కేరళ ఎంపీలకు.. తెలుగు రాష్ట్రాల్లో మీడియా ప్రతినిధులతో పెద్దగా పరిచయం ఉండే అవకాశం లేదు. దీంతో తెలుగు రాష్ట్రాల ఎంపీలే.. ఈ విషయాలను బయటపెట్టి ఉంటారనే డిస్కషన్ నడుస్తోంది.

దీంతో లీకు వీరుడు ఎవరనేది తెలుసుకునే ప్రయత్నంలో బీజేపీ నేతలు ఉన్నారట. మరి అది ఎవరో తెలిస్తే.. అసలు విషయం తేలితే.. ఎలాంటి చర్యలు ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది.

## నేడు గోవా విముక్తి దినం

## -పోర్చుగీసు పాలన నుండి గోవా ను విముక్తి చేసిన భారత సాయుధ దళాలు




భారతదేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 19న గోవా విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటారు. 450 సంవత్సరాల పోర్చుగీసు పాలన తరువాత 1961లో గోవాను భారత సాయుధ దళాలు విముక్తి చేసిన రోజును ఇది గుర్తు చేస్తుంది.1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు గోవా ఇంకా పోర్చుగీసు పాలనలో నే ఉంది. పోర్చుగీసు వారు గోవా, ఇతర భారత భూభాగాలపై తమ పట్టును వదులుకోవడానికి నిరాకరించారు. పోర్చుగీసుతో అనేక విఫల చర్చలు మరియు దౌత్య ప్రయత్నాలు తరువాత, భారత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, సైనిక జోక్యం ఒక్కటే మార్గంగా నిర్ణయించారు. భారత నౌకాదళ సమాచారం ప్రకారం, భారత దళాలు స్వల్ప ప్రతిఘటనతో డిసెంబర్ 19న గోవా భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాయి. పదవీచ్యుత గవర్నర్-జనరల్ మాన్యుయేల్ ఆంటోనియో వాసాలో ఇ సిల్వా ఈ ప్రాంతంలో పోర్చుగీసు పాలనను అంతమొందించడానికి లొంగుబాటు సర్టిఫికేట్ పై సంతకం చేశారు. దీంతో భారత్ పూర్తిగా పరాయి పాలన నుంచి విముక్తి పొందాడు. "గోవా, డామన్ మరియు డయ్యూ ప్రాంతాల విముక్తి కోసం భారత నౌకాదళం చేపట్టిన "ఆపరేషన్ విజయ్" లో 1961 డిసెంబర్ 19న తమ ప్రాణాలను త్యాగం చేసిన ఏడుగురు యువ నావికులు, ఇతర సిబ్బంది జ్ఞాపకార్థం గోమంతక్ వద్ద యుద్ధ స్మారకం నిర్మించబడింది. గోవా విమోచన దినోత్సవం సందర్భంగా గోవాలో ఘనంగా ఉత్సవాలు, ఉత్సవాలు గోవాలో ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని మూడు వేర్వేరు ప్రాంతాల నుంచి టార్చ్ లైట్ ఊరేగింపు ను వెలిగించారు, చివరికి ఆజాద్ మైదాన్ లో అందరూ సమావేశం అయ్యారు. గోవా ను స్వాధీనం చేసుకోవడంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పిస్తారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్

చిత్తూరు పుంగనూరు తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 20 వేలు లంచం తీసుకుంటూండగా ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా విలేజ్ సర్వేయర్ శ్రీరాములు పట్టుబడ్డాడు. మంగళం పంచాయతీలో 8గుంటల భూమి సర్వే కొరకు దరఖాస్తు చేసుకున్న ఉమాశంకర్, 15 రోజుల క్రితం మంగళం సచివాలంలో సర్వే కొరకు దరఖాస్తు చేసుకున్నారు. సర్వే సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.50 వేలు ఒప్పందం కుదుర్చుకుని రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు...

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

అదిలాబాద్, డిసెంబర్ 18 కేంద్రం ఆపరేషన్ కగార్ నిర్వహిస్తున్న క్రమంలో గత కొద్ది రోజులుగా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో పెద్ద మొత్తంలో మావోయిస్టులు లొంగుబాటులకు సిద్ధమవుతున్నారు. పలుచోట్ల ఎన్కౌంటర్లు జరగ్గా, ఇటీవల ఓ పక్కా మావోల లేఖ కలకలం రేపింది. ఈ తరుణంలోనే తాజాగా తెలంగాణలోని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 16మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. అయితే సోమవారం రాత్రి పూట సమాచారం తెలుసుకొని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో వారిని హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి వేకువ జామున తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. వీరంతా ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బస్తర్ ఏరియా నుంచి వచ్చి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో ఓ ఇంట్లో 16 మంది మావోయిస్టులు ఉన్నట్లు తెలుసుకొని సోమవారం రాత్రి కూంబింగ్ నిర్వహించిన పోలీసులు 16 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఛతీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో మావోలు వారి స్థావరాలను మారుస్తున్నారు. పోలీస్ నిఘా విభాగం సమాచారంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యు)లో సోమవారం రాత్రి 16మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో ముఖ్యంగా మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నట్లు సమాచారం. డిస్ట్రిక్ట్ కమాండెంట్ మెంబర్స్ స్థాయి కేడర్స్ వారు నలుగురు ఉన్నట్లు తెలుస్తోంది. పట్టుపడ్డ వారిని సోమవారం రాత్రికి రాత్రే హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది. ఒకట్రెండు రోజుల్లో డిజిపి కార్యాలయంలో ఈ విషయాన్ని మీడియా ముందు ప్రకటించే అవకాశం ఉంది.

# పరిషత్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్

హైదరాబాద్, డిసెంబర్ 18 తెలంగాణలో పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియ జరిగింది. చివరి విడత పోలింగ్ బుధవారం పూర్తయింది. అయితే, పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మూడు విడతల్లోనూ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుగా పోటీ చేసిన సర్పంచ్ లు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. అయితే, ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలనుసైతం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మండల పరిషత్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) ఎన్నికలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వ భావిస్తుంది. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వానికి చెప్పిందని సమాచారం. దీంతో ఈ నెలాఖరులో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు.. తొలుత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందట. అన్నీ అనుకూలిస్తే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వంలోని ముఖ్యులు పేర్కొంటున్నట్లు సమాచారం.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని పల్లె ప్రజలు అధికార పార్టీ వైపే ఉన్నారని నిరూపించింది. ఇదే వేడిలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించి పట్టణ ప్రాంత ప్రజలుసైతం కాంగ్రెస్ ప్రభుత్వం వైపే ఉన్నారని స్పష్టం చేయాలని కాంగ్రెస్ పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. అన్నీ కుదిరితే జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మున్సిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.వాస్తవానికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించరాదని, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చునని కోర్టులు స్పష్టం చేశాయి. దీంతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపివేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లింది. అయితే, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.మున్సిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే తొలుత మున్సిపల్, ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల సమాచారం.

# మూడో డిస్కం రెడీ

హైదరాబాద్, డిసెంబర్ 18 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడానికి, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న రెండు డిస్కంలపై భారాన్ని తగ్గించి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే దీని లక్ష్యం. ఈ కొత్త డిస్కం ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడంలో సహాయపడుతుంది. త్వరలోనే ఇది ఏర్పాటు కానుందని సమాచారం.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అభివృద్ధికి అనేక సంస్కరణలు, నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్.. ప్రజల సంక్షేమం కోసం కూడా పలు పథకాలు ప్రారంభించింది. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణలో రెండు విద్యుత్ పంపిణీ సంస్థలు ఉన్నాయి. వీటికి తోడుగా.. మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని అంటున్నారు.ప్రస్తుతం తెలంగాణలో ఉన్న ఈ 2 డిస్కంల పరిధి చాలా ఎక్కువగా ఉండటమే కాక.. విద్యుత్ డిమాండ్ కూడా భారీగా పెరగడం వల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రస్తుతం టీఎస్ఎస్‌పీడీసీఎల్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ ద్వారా విద్యుత్ పంపిణీ జరుగుతోంది. త్వరలోనే వీటి సరసన మరో డిస్కం చేరనుంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతో పాటు.. వ్యవసాయం, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి పథకాలను ప్రవేశపెట్టింది. వీటి వల్ల.. ప్రస్తుతం ఉన్న టీఎస్ఎస్‌పీడీసీఎల్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ డిస్కంలపై ఆర్థిక భారం పెరిగింది.దీన్ని తగ్గించడంతోపాటు.. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం కోసం మూడో డిస్కం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న సదరన్, నార్తర్న్ డిస్కంస్ తో పాటు త్వరలోనే ఏర్పాటు చేయబోతున్న ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. మూడో డిస్కం ఏర్పాటు వల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక సమస్యలు తగ్గడమే కాక.. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం లభిస్తుందని అంటున్నారు.

# తిరుమలలో రాజకీయ నేతల ఫ్లెక్సీలు

## చర్యలకు ఉపక్రమించిన టీటీడీ

తిరుమల తమిళనాడుకు చెందిన కొందరు వ్యక్తులు శ్రీవారి ఆలయ పరిసరాల్లో రాజకీయ నాయకుల ఫోటోలతో ఉన్న ఫ్లెక్సీ బ్యానర్ ను టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా ప్రదర్శించినట్లు మా దృష్టికి వచ్చింది. ఆ బ్యానర్ ను ప్రదర్శించడమే కాకుండా రీల్స్ తీసి సోషియల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలిసింది. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీటీడీ తెలియజేస్తోంది.

# హెల్మెట్స్ లేకుండా బైక్ నడిపిన వారికి చలానాలు

పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్కుమార్ తన సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి చిలకలూరిపేట రూరల్ రామచంద్రాపురం గ్రామ పరిధిలోని ఫ్లైఓవర్ క్రింద ట్రాఫిక్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా మోటార్సైకిళ్లు నడిపిన 20 మందికి చలానాలు విధించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి అవగాహన కల్పిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని ఎస్ఐ అనిల్కుమార్ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని ఆయన అన్నారు.

# సూక్మా జిల్లాలో ఎదురు కాల్పులు



ములుగు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం నుండి ఎదురు కాల్పులు జరుగుతున్నా యి,భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోలు మృతి చెందినట్లు తెలిసింది, మృతులు మహిళ ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలం నుంచి భారీగా మందు గుండు సామాగ్రి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఇరుపక్షాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి, ఈ సంఘటన సంబంధించిన మరింత సమాచారం తెలియవలసి

# తూముకుంట పేరు మార్చవద్దు



తూముకుంట మేడ్చల్ జిల్లాలోని తూముకుంట జిహెచ్ఎంసి కార్యాలయానికి నూతన నామకరణాన్ని గ్రామస్తులంతా వ్యతిరేకిస్తూ ఏదైతే పాత పేరుతో జిహెచ్ఎంసి కార్యాలయం తమ కార్యకలాపాలను కొనసాగించాలని గ్రామస్తులంతా డిప్యూటీ కమిషనర్ జ్యోతి కీ వినతి పత్రం అందజేశారు. పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరు ఈ గ్రామానికి ఇదే నామకరణంతో తమ సేవలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శ్రీశైలం యాదవ్, దినేష్, ప్రశాంత్ సాయి గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి లో రెచ్చి పోయిన రౌడీ షీటర్

## అర్ధరాత్రి వట్టే పల్లి మహమూదా హోటల్ వద్ద హంగామా

రంగారెడ్డి మైలార్ దేవ్ పల్లి లో రౌడీ షీటర్ సయ్యద్ సోహెల్ రెచ్చిపోయాడు. బుధవారం అర్ధరాత్రి వట్టే పల్లి మహమూదా హోటల్ వద్ద హంగామా చేసాడు. జమీల్ అనే వ్యక్తి పై కత్తి తో విచక్షనారహితంగా దాడి చేసాడు. దాంతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైయారు. దాడిలో గాయపడ్డ జమీల్ ను హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అతడి పిరిస్థితి విషమంగా వుంది. మైలార్ దేవ్ పల్లి పోలీసులు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రౌడీ షీటర్ సయ్యద్ సోహెల్ కు జమీల్ కు మద్య పాతకక్షలు వున్నట్లు సమాచారం.

## లారీలు ఢీకొన్న ఘటనలో వ్యక్తి స్పాట్ డెడ్

ఎన్టీఆర్ జిల్లా విసన్నపేటలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ముందుగా వెళుతున్న స్కూటీని ఒక లారీ ఢీకొంది.అదే లారీని వెనకనుండి మరో లారీ ఢీకొంది, ఆ వెనుకున్న స్కూల్ బస్ ముందరున్న లారీలను ఢీ- కొనడంతో విద్యార్థులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. మృతి చెందిన వ్యక్తి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మహాదేవ గురుదేవ్ (26)గా గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం పర్యటన

హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం నాడు హుస్నాబాద్ పట్టణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ నడుపుతూ మున్సిపాలిటీ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలిచారు. ముందుగా అంబేద్కర్ భవన్ ను పరిశీలించారు.. అక్కడ జరుగుతున్న సీసీ రోడ్లు డ్రైనేజీ పనులను పర్యవేక్షించి ఇప్పటికే పట్టణంలో శంకుస్థాపన చేసుకున్న రోడ్లు ,డ్రైనేజీ లు ,కమ్యూనిటీ హాల్ లు, జంక్షన్ ల అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు పలు సూచనలు చేసారు. పెండింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించి .. ఇంకా పట్టణంలో ఎక్కడెక్కడ రోడ్లు ,డ్రైనేజీ పనులు అవసరమున్నాయో ఆరా తీసారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకుని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు,జంక్షన్ ల సుందరీకరణ పనుల పై ఆరా తీసారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ నీ రాష్ట్రంలో ఆదర్శంగా ఉండేలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి అన్నారు.

## వికారాబాద్లో కాంగ్రెస్ పార్టీ నేతల ర్యాలీ

### అక్రమ కేసులతో బీజేపీ భయపెట్టే ప్రయత్నం: కాంగ్రెస్ నేతల ఆరోపణ

వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ పార్టీని భయపెట్టే ప్రయత్నం చేస్తోందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదని వారు స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులపై అక్రమ కేసులు నమోదు చేయడం ద్వారా ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, దీనికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే, అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడతామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఎల్లమ్మ బండలో ఎమ్మెల్యే మాధవరం పర్యటన

రంగారెడ్డి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండాలో 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కూల్చిన ఇండ్లను కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మబండ అనేది ప్రభుత్వ భూమి అని ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూడా తెలుసని ఎన్నోసార్లు కూడా ప్రస్తావించారని అన్నారు. కానీ ఓ ఎమ్మెల్యే అయి ఉండి ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి దగ్గరుండి ఇండ్లను కూల్చివేయడం ఏమిటి అని ప్రశ్నించారు. 100 ఫీట్ల రోడ్డుకు తాము వ్యతిరేకం కాదని దానిని ప్రజాభిప్రాయ మద్దతుతో వారికి నష్టపరిహారం అందజేసి పనులు ప్రారంభించాలని అన్నారు. రోడ్డు మధ్యలో సెంటర్ పాయింట్ ని తీసుకొని ఈ పనులు చేయాలని ఇష్టం వచ్చినట్లు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఇలాంటి దుశ్చర్యలో వెనక్కి తగ్గకపోతే టిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని అదేవిధంగా పేదల జోలికి వస్తే తాము సహించబోయేది లేదని హెచ్చరించారు. నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటామని వారి బాగోగుల కోసం తాము పాటు పడతామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

## చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం

రంగారెడ్డి లింగంపల్లి రైల్వే స్టేషన్ పక్కన ఉన్న 52 అంతస్తుల భారీ భవనం కన్స్ట్రక్షన్ సైట్ లో అగ్ని ప్రమాదం జరిగింది. .భారీ భవనం పక్కన కన్స్ట్రక్షన్ వర్కర్స్ కోసం ఏర్పాటు చేసిన షెడ్ లలో పేలిన సిలిండర్ ఒక్కసారిగా పెలింది. కన్స్ట్రక్షన్ సైట్ కూలీలు నివసిస్తున్న సైట్లో అకస్మాత్తుగా ఘటన జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజన్ లు, సిబ్బంది మంటలు అరిపివేసారు.ఆ సమయంలో కూలీలందరూ పనులకు వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనలో మూడు సిలిండర్లు పేలినట్లు సమాచారం.

## చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దు బీజేపీ

రాజేంద్రనగర్ ప్రభుత్వం చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దంటూ బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. బీజేవైఎం రాష్ట్రనాయకుడు బైతి శ్రీధర్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షుడు నంద కిషోర్ మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతాన్ని విడదీసి పాలిస్తున్నారన్నారు. చార్మినార్ ప్రాంతంలో 15 వేల మంది ఓటర్లకే ఒక కార్పొరేటర్ ను నిర్ణయిస్తే, ఇక్కడ మాత్రం 30000 పైనే కార్పొరేటర్కు జనాభా ప్రతిపాదించిన పాటించడం ఏ వరకు సమంజసమని అంటున్నారు . శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరుకే కానీ దానివల్ల శంషాబాద్ కు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీకి ఎయిర్ పోర్ట్ నుంచి ఒక రూపాయి టాక్స్ కూడా రాదు. శంషాబాద్ ను ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతం. శంషాబాద్ ను ప్రత్యేక జోనుగా ఏర్పాటు చేయాలని అన్నారు.

# ఆర్ఎంపి వైద్యుడి ఆత్మహత్య

## ఎస్సై వేధింపులే కారణమని బంధువుల ఆరోపణ





అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. అల్వాల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ ఎస్సై వేధింపులకు తాళలేక ఆర్.ఎం.పి వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది...ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... గత నెలలో మురహరి గౌడ్ అనే ఆర్.ఎం.పి వద్దకు ఆరోగ్య పరిస్థితి సరిగా లేని రోగి వచ్చాడు. అల్వాల్ లో గౌరవి అనే పేరుతో క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపి మురహరి గౌడ్ వద్దకు సదరు రోగి చికిత్స తీసుకున్నాడు. మెరుగైన వైద్యం కోసం మురహరి అతన్ని మరొక ఆసుపత్రికి పంపడంతో అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందాడు. ఆర్.ఎం.పి వైద్యుడు నిర్లక్ష్యం వల్లనే సదరు వ్యక్తి మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు ఆందోళనకు దిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణ జరుగుతున్న క్రమంలో ఆర్ఎంపి వైద్యుడు మురహరికి సరైన ధ్రువపత్రాలు లేవని ఇదే ఆసరాగా చేసుకున్న అల్వాల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి తనకు పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బంధువులు ఆరోపించారు. తనకు డబ్బులు ఇస్తే కేసు నమోదు చేయాలని హామీ ఇవ్వడంతో ఐదు లక్షలకు బేరం కుదిరినట్లు బంధువులు చెప్పారు. అనంతరం లక్షా 50 వేల రూపాయలు ఎస్ఐ రాఘవేందర్ రెడ్డికి అందజేసినట్లు కుటుంబ సభ్యులకు ఆర్.ఎం.పి డాక్టర్ మురహరి గౌడ్ చెప్పినట్లు తెలిపారు. మిగిలిన డబ్బుల కోసం ఎస్సై వేధింపులు ఎక్కువ కావడంతో మెదక్ జిల్లాలోని ఆయన స్వగ్రామంలో ఆర్ఎంపి మురహరి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై డబ్బుల కోసం వేధింపులకు గురి చేయడం మూలంగానే మురహరి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా

నాచారం సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా 11వ రోజుకు చేరింది. హైదరాబాద్ నాచారంలో సాయి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మిక మహిళలు తమకు 16 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత 11 రోజులుగా రోడ్డుపైన ధర్నా చేస్తున్నారు. 15 సంవత్సరాలుగా కంపెనీ కోసం నిరంతరం పనిచేస్తున్న మాకు జీతాలు పెంచకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని ఇబ్బందులను భరించలేక రోడ్డుపైన ధర్నా చేస్తున్నామని మహిళా కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సాహి కంపెనీ యాజమాన్యం మహిళా కార్మికులకు వేతనాలు పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ధర్నాలో భాగంగా మహిళ కార్మికురాలు ఎండ తీవ్రం కావడంతో మహిళ కళ్ళు తిరిగి పడిపోవడంతో 108 లో ఆసుపత్రికి తరలించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు

### - ఎమ్మెల్యే సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి, నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు తప్ప మరొకటి కాదని.., సీబీఐ, ఈడి లను ఉపయోగించి కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని వేధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి మంజూరునగర్ లోని బీజేపీ కార్యాలయం ముందు డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు సింగరేణి ఏరియా ఆసుపత్రి సెంటర్ నుండి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. కొంతసేపు బీజేపీ ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసిందని, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని, బీజేపీ ప్రభుత్వమే ఈడీ, సీబీఐ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుతోందని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రాపర్టీ ట్రాన్స్ఫర్ గానీ, అక్రమ ఆస్తుల గానీ లేవని, కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి ఇలాంటి కేసులు పెట్టొద్దని హెచ్చరించిందన్నారు. స్వతంత్ర సంస్థలను పార్టీ ప్రయోజనాల కోసం వాడొద్దని స్పష్టమైన సందేశం ఇచ్చిందని, కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులతో ప్రజల్లో అపనమ్మకం సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈడీ చర్యల వెనుక బీజేపీ రాజకీయ దురాలోచన బయటపడిందని, ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభం అయిందని, ఇప్పుడు పథకం పేరు మార్చి విక్సిత్ భారత్ ? జీ రామ్ జీగా నామకరణం చేశారన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆలోచనకు నిదర్శనమని, పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పేదలు, దళితులు, మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోని వైఖరి కేంద్రానిదని మండిపడ్డారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన పథకాల మూలసూత్రాలను బీజేపీ చెరిపేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపణలు గుప్పించారు.

## ఐ బొమ్మ రవిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్ సినిమా పైరసీ కేసులో అరెస్టయిన ఐ బొమ్మ రవిని పోలీసులు మరో కేసులో కస్టడీలో తీసుకున్నారు. మూడోసారి కస్టడీలోకి తీసుకుని సైబర్ క్రైమ్ పోలీసులు విచారిస్తున్నారు. కేసుల్లో 12 రోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఒక్కో కేసులో 4రోజులు కస్టడీకి ఇచ్చింది. సైబర్ క్రైమ్ పోలీసులు, రవిని ఇప్పటికే 8రోజులపాటు రెండు సార్లు కస్టడీలో తీసుకుని విచారించారు. రవి పై మొత్తం ఐదు కేసులు నమోదు చేసారు. పైరసీ లింకులు, బెట్టింగ్ యాప్స్ నుంచి పొందిన డబ్బులు, ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నించారు.

## విజయవాడలో చిన్నారుల విక్రయాల ముఠా అరెస్టు

విజయవాడ ఢిల్లీ, యూపీ నుంచి నెలల వయసున్న పిల్లలను తెచ్చి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ముఠా నుంచి ఐదుగురు శిశువులను స్వాధీనం చేసుకున్నారు. శిశువులను రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు అమ్ముతున్నట్లు సమయాచారం. గతంలో అరెస్టు చేసిన బండి సరోజ ముఠానే శిశువులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ముఠాలో ఆరుగురు మహిళలు, ఏడుగురు పురుషులను అరెస్టు చేసారు. నిందితులు విజయవాడ, పాయకాపురం, గుంటూరు, నరసరావుపేట ప్రాంతాలవారు ఉన్నట్లు గుర్తించారు. ఐదుగురు శిశువులను ఐసీడీఎస్ కేంద్రానికి తరలించారు.

# మన పార్టీ కాకున్నా పనులు చేస్తా మంత్రి తుమ్మల

ఖమ్మం పట్టణంలో 14వ డివిజన్ లో 2 కోట్ల 25 లక్షల నిధులతో సీసీ రోడ్ల కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి మన జిల్లాకి ఆడిగినవి అన్ని ఇస్తున్నారు. ఎన్నికల టైం లో కబ్జా చేసే వాళ్ళని, గొడవలు చేసే వాళ్ళని గంజాయి బ్యాచ్ లని ఖమ్మం కి దూరం చేయమని అన్నారు. ఖమ్మం లో గంజాయి కూడా లేకుండా చేస్తా నని అన్నారు.

కబ్జాలు కూడా లేకుండా చేస్తా. అంతకు ముందు ఒక్కొక్కరి పై100 కేసులు పెట్టారు. అవన్నీ లేకుండా చేస్తా. పెద్ద పెద్ద స్కూల్స్ కాలేజ్ చుట్టు పక్కల గంజాయి అమ్ముతున్నారు. అమ్మే విషయం తెలిసిన వారు చెప్పాలి. చెప్పకుండా అన్నీ చేయాలి అంటే కష్టం అని అన్నారు.

ప్రజలకి ఉపయోగపడే ఏదైనా చేస్తా. నన్ను అడిగే వాళ్లే లేరు. చేసే పనులు కూడా చూసే వాళ్ళు లేరు. ఇచ్చిన డబ్బులు సక్రమముగా ఖర్చు చెయాలి. ఖమ్మం పట్టణంలో 5 లక్షల మంది కి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నాయకులు వెంట పడి పనులు చేపించు కొకపోతే మీ మొహాలు చూడరు ప్రజలు. ప్రజల మనసులు గెలవాలి. మన పార్టీ కాక పోయిన కావాల్సి పని చేస్తాం. కాంగ్రెస్ ని గెలిపిస్తే మాకు పథకాలు వస్తాయి అని ఆశగా ప్రజలు చూస్తున్నారు. అందరి ఆశలను నెరవేర్చాలని అన్నారు.

# ఢిల్లీలో ఇక ఆక్స్ లే ఫ్యూరిఫైడ్ వాటర్




న్యూ ఢిల్లీ డిసెంబర్ 18 : హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన ఆక్స్ లే ఫ్యూరిఫైడ్ వాటర్ కంపెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మ కాలను ప్రారంభించబోతుంది. సుమారు 13 సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో “అక్స్ లే” తన అమ్మకాలను చేస్తుంది. ఇక తాజాగా ఢిల్లీలో కూడా ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారు అయ్యే “అక్స్ లే” వాటర్ బాటిల్స్ ను విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు, ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ ల మధ్య మంగళవారం ఢిల్లీలో జరిగింది. దీనితో తెలంగాణలో అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్థ అక్స్ లే వాటర్ ఇక నుంచి ఢిల్లీ నగర వీధుల్లో కూడా ప్రజలు అందుబాటులో ఉండనుందని అక్స్ లే కంపెనీ ఎం.డి ఎన్.వి రావు తెలిపారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి రావు ఢిల్లీకి వెళ్లి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు.

# భూసేకరణ ఇబ్బందులతో నిలిచిన ప్రాజెక్టులు

హైదరాబాద్ డిసెంబర్ 17 ప్రాజెక్టులను ప్రతిపాదించాలి? భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలి? ఆ తర్వాత టెండర్లు ఖరారు చేయాలి? కానీ కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులకు భూములు లేకుండానే, టెండర్లు ఖరారు చేయడం ఆనవాయితీగా మారింది. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో చేస్తున్న హడావుడి మాత్రం అంచనాలకు మించిపోతున్నది. ఇప్పటివరకు ప్రతిపాదించిన ప్రాజెక్టులు కాగితాలు దాటకముందే, అనుమతులు, డిజైన్లు ఖరారు చేసి, టెండర్లు ఆహ్వానించి కాంట్రాక్టర్లకు పనులన్నీ కట్టబెట్టడం వరకు చకచకా సాగిపోతున్నాయి. ఆ తర్వాత భూసేకరణలో బాధితులు చెప్పే అభ్యంతరాలతో ప్రాజెక్టులు ప్రతిపాదనలకే పరిమితమవుతున్నాయి.

కోర్టులను ఆశ్రయించి, వందలాది కేసులు..

హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఈ రెండు కీలక ప్రాజెక్టుల విషయంలో వందలాది మంది కోర్టులను ఆశ్రయించి, ప్రాజెక్టులకు భూములు ఇచ్చే అంశంలో వెనుకడుగు వేస్తున్నారు. ప్రభుత్వ ఒత్తిడితో మాత్రం హెచ్ఎండీఏ టెండర్లను ఆహ్వానించడం, వాటిని ఖరారు చేసి కంపెనీలకు కట్టబెట్టడం సర్వసాధారణంగా మారింది. ప్రాజెక్టులకు అవసరమైన భూములు లేకుండానే ప్రాజెక్టులకు టెండర్లను పిలిచి జనాలను మభ్యపెడుతుందే తప్ప.. ప్రతిపాదనల్లో ఎలాంటి పురోగతి ఉండటం లేదని రావిర్యాల గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 విషయంలోనే తేటతెల్లమైంది. ఈ ప్రాజెక్టు కోసం వందలాది ఎకరాల పంట పొలాలను లక్ష్యంగా చేసుకుని భూసేకరణ ప్రక్రియ మొదలు పెట్టింది.అదే సమయంలోనే టెండర్లు ఖరారు చేసి ఓ వివాదాస్పద కంపెనీకి పనులు కూడా అప్పగించింది. కానీ ఇప్పటికీ ఈ ప్రాజెక్టుపై హైకోర్టులో వాదనలను బాధితులు వినిపిస్తూనే ఉన్నారు.

ఇక ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు అంశంలో ఏకంగా 1000 మంది ప్రాజెక్టుకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించి, వారి ఆస్తులకు రక్షణ పొందుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం మరోసారి టెండర్లు ఖరారు చేసి, ఓ కంపెనీకి కట్టబెట్టే పనిలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ఫైనాన్షియల్, టెక్నికల్ బిడ్డింగ్‌లను కొలిక్కి తీసుకు రానున్నారు. ఇలా ప్రాజెక్టుల విషయంలో టెండర్లతో బాధితులను ఆందోళనకు గురి చేస్తోంది.

కోకాపేట నుంచి పరిగి వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలోనూ హెచ్ఎండీఏకు రైతుల నుంచి తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లతో ఒరిగేదేమీ లేదని చెబుతున్నా? అభ్యంతరాలను స్వీకరిస్తున్నామని చెప్పి? టెండర్లు ఆహ్వానించే పనిలో అధికారులు ఉన్నారు.

భూములు ఇచ్చేది లేదని చెబుతున్నా..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే శామీర్‌పేట-జేబీఎస్, ఎగ్జిట్ నంబర్..13 నుంచి ఫ్యూచర్ సిటీ వరకు, కోకాపేట నుంచి పరిగి మండలం చిట్యాల వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లను వేల కోట్ల రూపాయల అంచనాతో నిర్మించేందుకు ప్రతిపాదించింది. అవసరమైన భూముల సేకరణ జరగకుండానే, హెచ్ఎండీఏ మాత్రం టెండర్లు ఖరారు చేసే పనిలో ఉంది. ప్రధాన ప్రాజెక్టుల విషయంలో వందలాది మంది జనాలు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ప్రాజెక్టులోని లోపాలు, విధానపరమైన ఇబ్బందులు, వ్యక్తిగత నష్టపరిహారం విషయంలో భూములు ఇచ్చేది లేదని చెబుతున్నారు.

## కోహెడ గ్రామంలో ప్రజాస్వామ్యానికి కొత్త చరిత్ర

## బారి మెజారిటీతో సర్పంచ్‌గా బందెల బాలకిషన్, సుజాత ఘన విజయం:

కోహెడ గ్రామ అభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యల పరిష్కారం. ఈ మూడు ఆశయాలను అస్త్రాలుగా చేసుకుని ప్రజల ముందుకి వచ్చి సర్పంచ్ గా విజయం సాధించిన బందెల బాలకిషన్ సుజాత, సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో చరిత్ర సృష్టించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన రోజు నుంచే గ్రామం మొత్తం ప్రజాస్వామ్య ఉత్సాహంతో మార్మోగింది. ఓటర్లలో కనిపించిన చైతన్యం, ప్రజలలో కనిపించిన మార్పు అభివృద్ధిపై ఉన్న నమ్మకం.. ఇవన్నీ ఈ విజయాన్ని సాధారణ ఎన్నికల విజయం కాకుండా ప్రజల తీర్పుతో వచ్చిన అభివృద్ధి ఉద్యమంగా నిలిపాయి.ఎన్నికల ప్రచారం మొదలైన రోజునుంచే మారుమూల వీధుల నుంచి గ్రామం మధ్యవరకు ప్రజల దృష్టిలో నిలిచేలా సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత తన విధానాలను స్పష్టంగా వివరించారు. ప్రతి ఇంటికి నీరు, ప్రతి వీధికి వెలుగు, ప్రతి బిడ్డకు విద్య, ప్రతి రైతుకు రక్షణ అనే నినాదంతో ప్రజల గుండెల్లో చోటు సంపాదించారు. ముఖ్యంగా బాడుగుల చెరువు సుందరీ కరణ, నీటి సమస్య పరిష్కారం బోర్లు, ప్రమాదకర రోడ్ల మరమ్మత్తు, మంచి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రత యువత కోసం ప్రత్యేక అభివృద్ధిఎన్నికల ప్రచారంలో మొదటి రోజు నుంచే అభ్యర్థి ఒక్క ఇల్లును కూడా వదలకుండా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. మహిళలు నీళ్లు తెచ్చుకునే చోట, ఆటలు ఆడుతున్న యువత దగ్గర, వృద్ధులు కూర్చునే చెట్టు నీడలో ప్రజలు ఉన్న ప్రతిచోటా చేరి వారి సమస్యలు విని, వాటికి దీర్ఘకాలిక పరిష్కారాలు చూపే మార్గాలను వివరించారు.గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద కష్టాలలో ఒకటి. బోర్లు ఎండిపోవడం, పాత పైపులైన్లు లీక్ అవడం, వేసవికాలంలో నీటి కొరత తీవ్రమవడం వంటి అంశాలను గత నాయకులు పట్టించుకోక పోవడం వల్ల సమస్యలు మరింత పెరిగిపోయాయి. ఈ పరిస్థితులను మార్చాలని సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత ఇచ్చిన హామీ నీటి కోసం ఎవరు ఇబ్బంది పడకుండా గ్రామానికి శాశ్వత తాగునీటి తెస్తాం అనే మాట ప్రజల్లో నమ్మకం కలిగించింది.గ్రామ అభివృద్ధిలో అత్యంత కీలకమైన సమస్యలను నమోదు చేసుకునే డిజిటల్ సిస్టమ్, ప్రతి సమస్య పరిష్కారానికి సమయం కేటాయింపు, గ్రామంలో పారదర్శక పాలన కొనసాగేందుకు తీసుకునే చర్యలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచాయి. ప్రచారం సమయంలో కొన్ని సమస్యలను నమోదు చేసి వాటిని అధికారులకు చేరవేయడం ప్రజలను ఆకట్టుకుంది.గ్రామ రోడ్ల సమస్య కూడా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న అంశమే. కొన్ని వాడల్లో సిసి రోడ్లు గుంతలతో నిండిపోవడం, రోజు వారికాలాన్ని కష్టంగా మారుస్తున్నాయి. సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత ఈ సమస్యను గుర్తించి మొదటి ఏడాదిలోనే ప్రధాన రోడ్లను పూర్తిగా రిపేర్ చేసి, గ్రామంలో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం. అని ప్రకటించారు. ఈ హామీ యువతతో పాటు గ్రామ ప్రజల్లో విశ్వాసం పెంచింది.ఎన్నికల రోజు ఉదయం నుంచే గ్రామంలో వాతావరణం పండుగలా మారింది. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో ఓటు వేయడానికి ముందుకొచ్చారు. పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 7 గంటలకు ఏర్పడిన లైను మధ్యాహ్నం 12 గంటల వరకు తగ్గకుండా కొనసాగాయి. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం ద్వారా గ్రామ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని నిరూపించారు. ఎన్నికల అధికారులు కూడా ఎటువంటి శాంతియుత ఓటింగ్ అరుదుగా జరుగుతుందని చెప్పారు.సాయంత్రం లెక్కింపు ప్రారంభమైన వెంటనే ఆధిక్యం సాధించడం సర్పంచ్ అభ్యర్థి బందెల బాలకిషన్, సుజాత బలం ఏ స్థాయిలో ఉందో స్పష్టమైంది. చివరకి భారీ మెజారిటీతో సర్పంచ్ పదవి కైవసం కావడం గ్రామాన్ని సంబరాల్లో ముంచేసింది. సర్పంచ్‌గా ఎన్నికైన బందెల బాలకిషన్, సుజాత గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.ఈ విజయం నా విజయం కాదు..ఇది కోహెడ ప్రజల విజయం. మీ ఓట్లతో ఇచ్చిన తీర్పు మీ విశ్వాసం ఎంత గొప్పదో ప్రపంచానికి చూపించింది. నేను పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను మీరు నాతో నిలబడండి గ్రామం మొత్తం మార్చేద్దాం అని సర్పంచ్ బందెల బాల కిషన్, సుజాత అన్నారు.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..

## క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి..

హైదరాబ్నాద్ డిసెంబర్ 18 ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు. జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మామిడి, నేరేడు..

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

### ఉసిరి, మారేడు..

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

### పనస, వాక్కాయలు..

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

# మీకు హైబీపీ, డయాబెటిస్ రెండూ ఉన్నాయా..?

## అయితే ఈ 3 రకాల ఆకులను తినండి..!

హైదరాబాద్ డిసెంబర్ 18 హైబీపీ, డయాబెటిస్ అనేవి ప్రస్తుతం చాలా మందికి బద్ద శత్రువులుగా మారాయి. ఇవి రెండు మాత్రం ఒకదానికొకటి మిత్రులుగా ఉంటాయి. ఒక సమస్య ఉన్నవారికి మరొకటి సైతం కచ్చితంగా కొంత ఆలస్యంగానైనా వస్తోంది. దీంతో ఇవి రెండూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. బీపీ, షుగర్ రెండూ ఉన్నాయంటే అలాంటి వారు తమ ఆరోగ్యం పట్ల మిక్కిలి శ్రద్ధ వహించాల్సి వస్తోంది. ఈ రెండింటికి సంబంధించిన మందులను రోజూ క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే డాక్టర్లు సూచించినట్లుగా ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాలి. రోజూ వ్యాయామం చేయాలి. అలా అన్ని జాగ్రత్తలను పాటిస్తుంటేనే ఈ రెండింటినీ నియంత్రించేందుకు వీలవుతుంది. అయితే ఈ రెండు సమస్యలకు కామన్‌గా పనిచేసే ఆకులు కొన్ని ఉన్నాయి. వీటిని రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### తులసి..

తులసి మొక్క అందరి ఇళ్లలోనూ ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. తులసి ఆకులను రోజూ తీసుకుంటే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. తులసి ఆకులను రోజూ ఉదయం పరగడుపునే నాలుగైదు నమిలి తింటుండాలి. లేదా 1 టీస్పూన్ తులసి ఆకుల రసాన్ని ఉదయం పరగడుపున తాగుతుండాలి. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా బీపీ, షుగర్ రెండింటికీ తులసి ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. కనుక ఈ రెండు సమస్యలు ఉన్నవారు తులసి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచడంలో తులసి ఆకులు బాగా పనిచేస్తాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. తులసి ఆకులను తినడం వల్ల పలు ఇతర వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు సైతం తగ్గుతాయి.

### కరివేపాకులు..

ఇక బీపీ, షుగర్ రెండింటికీ పనిచేయడంలో కరివేపాకులు కూడా ఎంతో మేలు చేస్తాయి. కరివేపాకులను మనం నిత్యం కూరల్లో వేస్తుంటాం. కానీ కరివేపాకులు డయాబెటిస్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచగలవు. రోజూ 10 కరివేపాకులను ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తింటుండాలి. లేదా వాటి రసాన్ని తీసి అయినా తాగవచ్చు. కరివేపాకుల పొడిని నీరు లేదా మజ్జిగలో కలిపి తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. కరివేపాకులను రోజూ తినడం వల్ల బీపీ తగ్గుతుంది. షుగర్ లెవల్స్ ను నియంత్రణలో ఉంచవచ్చు. అలాగే ఈ ఆకులతో ఇంకా అనేక ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. గ్యాస్ ఉండదు. శరీరానికి ఐరన్ లభిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా కరివేపాకులతో ఇతర లాభాలను కూడా పొందవచ్చు.

### వేపాకులు..

డయాబెటిస్, బీపీని నియంత్రించడంలో వేపాకులు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ వేపాకుల రసాన్ని తాగాలి. లేదా వేపాకులను 3, 4 తీసుకుని కడిగి నేరుగా కూడా తినవచ్చు. వేపాకులను నీటిలో వేసి మరిగించి కూడా తాగవచ్చు. వేపాకులను తినడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తసరఫరా మెరుగు పడుతుంది.

దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. వేపాకులను తింటుంటే షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తింటే షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు షుగర్ కారణంగా వచ్చే ఇతర వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. చర్మంపై ఉండే గాయాలు, పుండ్లు మానుతాయి.

ఇక వేపాకులను తినడం వల్ల పలు ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తింటుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా ఆకులను రోజూ తింటుంటే బీపీ, షుగర్ లు రెండింటికీ కామన్‌గా పనిచేస్తాయి. దీంతో ఎంతో ఉపయోగం ఉంటుంది.

# ఆయిల్ ఫామ్ సాగు పెంపు పైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష

**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలోని ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫైడ్, మైక్రో ఇరిగేషన్ కంపెనీ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగు పెంపు పైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారుజిల్లాలో ఇప్పటివరకు 13576 ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ఈ సంవత్సరం 6500 ఎకరాల లక్ష్యానికి గాను 2998 ఎకరాల శాంక్షన్ 1536 ఎకరాలు మాత్రమే ప్లాంటేషన్ పూర్తి చేశారని ఆశించిన స్థాయిలో ఆయిల్ ఫామ్ సాగు లేదని అసహనం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ పూర్తి అయినందున రైతులు రబీ సీజన్ కి సన్నద్ధం అయ్యేలోపు జిల్లాలోని ప్రతి ఒక్క రైతుని కలిసి ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు.ఈ వారం మొత్తం స్పెషల్ డ్రైవ్ గా తీసుకుని ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి మీకు ఇచ్చిన టార్గెట్ తప్పనిసరిగా చేరుకోవాలని ప్రతి రోజు పని తీరును పర్యవేక్షణ చెయ్యాలని డిఎచ్ఓ సువర్ణ నీ ఆదేశించారు. గ్రామాల్లో సమావేశాలలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ ఆదాయం పొందుతున్న రైతులతో వారికి ప్రోత్సాహం సక్సెస్ స్టోరీలు మరియు ఆయా జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను చూసేందుకు చర్యలు తీసుకోవాలి.అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చిన రైతులు త్వరగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ చెయ్యాలని తెలిపారు. అలాగే డ్రిప్ డిడి సైతం కట్టించి డ్రిప్ పెట్టించాలని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం అని రెండు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు అని మూడవ సంవత్సరం నుండి ఆయిల్ ఫామ్ గెలలు వస్తాయని నాలుగో సంవత్సరం నుండి పంట వస్తుందని రైతులకు ఒక నమ్మకం కలిగించేలా ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు.ఆయిల్ ఫామ్ కర్మాగారం మన జిల్లాలోని ఉన్నందున ఎక్కువ మొత్తంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేయించాలని విధుల్లో నిర్లక్ష్య భవిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## పల్స్ పోలియోపై అవగాహన

బద్వేల్ ఎన్జీవో హోమ్ లో గురువారం మెడికల్ ఆఫీసర్స్ నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహారెడ్డి పాల్గొన్నారు× ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు అందేలా చూడటంలో క్షేత్రస్థాయి సిబ్బంది వార్డు హెల్త్ సెక్రెటరీస్ మునిసిపల్ సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు×బద్వేల్ పట్టణంలో 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ 100% వ్యాక్సినేషన్ అందించడమే మన లక్ష్యమని, ఏ ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు

# ఐదవ జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు



**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ డిసెంబర్ 18 ఐదవ జాతీయ కరాటే కుంపు పోటీలను ఐడిఏ బాలనగర్ స్టేడియంలో మాస్టర్ కిన్నెర రవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాస్టర్ డి కళ్యాణ్ గౌడ్ అమర్ సింగ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాటే కొంపు అనే విద్య ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులకు అవసరమని అన్నారు. కాగా మహిళలకు విద్యార్థులకు తమ ప్రాణరక్షణ కొరకు ఒక బ్రహ్మ హస్తం మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ పోటిలలో విజయం సాధించిన విద్యార్థుల్లో భాస్కర్ శ్రేయాష్..భాస్కర్, నరోత్తములను మెడల్స్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువు మాస్టర్ కోసి సాయి యాదవ్ పాల్గొన్నారు.

# సెయింట్ గ్యాబ్రిల్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెస్టివల్



హైదరాబాద్ డిసెంబర్ 18 న్యూ నల్లకుంట లో ఉన్న సెయింట్ గబ్రిల్ స్కూల్ లో సైన్స్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిఙఓ కే.శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రావీణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో దోహద పడుతాయన్నారు. స్కూల్ యాజమాన్యం ముందుండి వారికి ఎంతో దోహద పడుతాయన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో సంభవించే ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలో దీని ద్వారా చాలా బాగా వివరించారని అన్నారు . ముఖ్యంగా భవిష్యత్తులో సంభవించే ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలో దీని ద్వారా చాలా బాగా వివరించారని అన్నారు కదా దర్శనం ధర్మకోల్ తో తయారు చేసిన చిన్నారుల ఖండాలు ప్రయోగాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్విన్ రమేష్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ప్రతి ఒక్కరియల్లో చిన్నచిన్న పర్యాయాలు ఏ విధంగా చేయాలి అధ్యాపకులు చెప్పటం తక్కువ సమయంలో విద్యార్థులు అందరూ కలిసి మంచి పేరు తెచ్చేలా చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారుతో తయారు చేసిన చిన్నారుల ఖండాలు ప్రయోగాలు చాలా అద్భుతంగా ఉన్నాయని ప్రశంసిన్నారు.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏలూరు జిల్లా కమిటీ నియామకం




ఏలూరు డిసెంబర్ 18 ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సమావేశం ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా, కుక్కునూర్ మండలం, కివ్వక ఆఫీస్ లో జరిగినది.ఈ సమావేశమునకు హైదరాబాద్ నుండి ఐఎన్ఎస్ హెచ్ఆర్ఎఫ్ సంస్థ డా.సిహెచ్ విజయమోహనరావు, డీజీఈఓ %ఒ% చైర్మన్ హాజరైనారు. ఏలూరు జిల్లా కమిటీ ని నియమిస్తూ అధికారపత్రములను అందజేస్తూ సమాజములో ఉన్న అసమానతలు రూపుమాపటానిని, ఫండమెంటల్ రైట్స్, చట్టమును గౌరవించాలని మరియు డ్రగ్స్ %ఒ% లంచము గురించి అవగాహన సదస్సుల పాఠశాలలో, కాలేజీ లలో పెడుతూ విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా నో క్రైమ్ నేషన్ నిర్మించాలని అందరు కృషి చేయాలని కోరారు.ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ ద్వారా సుమారు 28 స్టేట్స్ లో మరియు 15 కంట్రీస్ లో ఈ విధమైన కార్యక్రమములు జరుగుతున్నాయని డీజీఈఓ %ఒ% చైర్మన్ వివరించారు.%వ% సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఏలూరు జిల్లా కమిటీ నియామకం జరిగింది.చీఫ్ అడ్వైజర్ గా మంత్రి. గోపాలకృష్ణ, ప్రెసిడెంట్ కోలపూడి. వసంతరావు, జనరల్ సెక్రెటరి,శ్రీ సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్ బుడుగుల తరుణ్, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్, బయ్యని.నాగేశ్వరావు గార్లను నియమించినారు.

# ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన మొదటి జిల్లా

## కలెక్టర్ పమేలా సత్పతి

## రాష్ట్ర ఎన్నికల సంఘం అభినందన

కరీంనగర్ మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తిచేసిన మొదటి జిల్లాగా కరీంనగర్ నిలిచింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఎన్నికల సంఘం పేర్కొంది.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొత్తం మూడు దశల్లో అన్ని జిల్లాల కంటే ముందుగా ఎన్నికల ప్రక్రియ ను పూర్తి చేసిన జిల్లాగా కరీంనగర్ నిలిచి నందుకు గాను జిల్లా కలెక్టర్ తో బాటు ఎన్నికల యంత్రాంగాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రశంసించింది.జిల్లాలో ఈనెల 11, 14, 17 తేదీల్లో గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరిగింది. 11న గంగాధర, చొప్పదండి, రామడుగు, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు నిర్వహించిన పోలింగ్ 81.42 శాతం నమోదయింది. రెండో విడతలో ఈనెల 14న చిగురుమామిడి, గన్నేరువరం, శంకరపట్నం, తిమ్మాపూర్, మానకొండూర్ మండలాలకు పోలింగ్ నిర్వహించగా 86.58 శాతం పోలింగ్ నమోదయింది. మూడో విడతలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, వి సైదాపూర్ మండలాలకు పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగగా 86.42% పోలింగ్ నమోదయిందిఅధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులు, పోలింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందనలు తెలిపారు. సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లును, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ను కలెక్టర్ అభినందించారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అనేది హక్కు బిక్ష కాదు

బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాకమాల నరసింహారెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అనేది హక్కు అని ఎవరి దయాదాక్షిణ్యల మీద వచ్చే బిక్ష కాదు అన్నారు, జాతీయ పెన్షన్ డే సందర్భంగా బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రామ్మూర్తి మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే హక్కు గా భావించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు, ఎన్జీవో అధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ 1982 సంవత్సరంలో పెన్షన్ వచ్చే దానికి డిఎస్ నకర సుప్రీంకోర్టులో పోరాడి న్యాయమూర్తులైన చంద్ర చూడు ఆధ్వర్యంలో పెన్షన్ పొందేందుకు కృషి చేయడం ప్రతి ఒక్క పెన్షన్ దారుడు రుణపడి ఉన్నారని అన్నారు అప్పటినుండి తెలిసిన అనేది హక్కుగా భావిస్తున్నారని అన్నారు, బద్వేల్ యూనిట్ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్ డే సందర్భంగా మనమందరం డిఎస్ నకరాని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు, ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి ఉప ఖజానా అధికారి రామకృష్ణయ్య బద్వేల్ పెన్షన్ అసోసియేషన్ కార్యదర్శి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీందర్ నాథ్ అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య గౌరవ సలహాదారు గడిపొల్లం రాజు ధనుంజయ ఉపాధ్యక్షులు ఆనందరావు ముల్లపాటి పిచ్చయ్య రామసుబ్బయ్య శ్రీరాములు రాఘవరెడ్డి లక్ష్మి నరసయ్య చిన్న రాయురాయుడు తదితరులు పాల్గొన్నారు, కార్యక్రమం అనంతరం 11 మంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రిటైర్డ్ ఉద్యోగులు నిండిన వారిని ఘనంగా సత్కరించడం జరిగింది

# చంద్రబాబుకి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

విజయవాడ, డిసెంబర్ 18 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. భారతీ ఎంటర్ ప్రైజెస్ చైర్మన్ సునీల్ భారతి మిట్టల్ నేతృత్వంలోని జ్యూరీ ఈ అవార్డును చంద్రబాబుకు ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలో వ్యాపార అనుకూల విధానాలు అమలు చేయడం, పారిశ్రామిక సంస్కరణలు చేపట్టడం, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం వంటి కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది.కలెక్టర్ల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు ఈ అవార్డు ప్రకటన గురించి ప్రస్తావించారు. అవార్డును అందుకున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు తెలిపారు. సీఎం చంద్రబాబుకు ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించడం దేశం మొత్తం చర్చనీయాంశమైందని పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈ రాష్ట్రం గతంలో దాదాగిరిని చూసింది... అభివృద్ధికి దూరమైంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు నాయుడుగిరిని చూస్తోంది.. అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. సంస్కరణలు చేపట్టాలంటే చాలా ధైర్యం కావాలి.. సీఎం చంద్రబాబుకు టన్నుల కొద్దీ ధైర్యం ఉంది. మొత్తంగా కూటమి పాలనలో 25 కొత్త పాలసీలు తెచ్చారని గుర్తు చేశారు. ప్రతి రోజూ కొత్తరకంగా ఆలోచన చేయాలనే సీఎం చెబుతారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ జనరేషన్ ముందే ఆలోచిస్తారని పయ్యావుల కేశవ్ అన్నారు. ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకుంది మొదటి రాష్ట్రం నాడు ఏపీని నిలిపారు. పవర్ సెక్టార్ రిఫామ్స్ తెచ్చింది చంద్రబాబేనన్నారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. ఇప్పటి వరకు కేంద్రంలో ఉన్న వాళ్లకే ఈ అవార్డు ఇచ్చారు... ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికి తొలిసారిగా ఇచ్చిందని.. సీఎంతో కలిసి పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని పయ్యావుల అన్నారు ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తీసుకోలేదు. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించారని చంద్రబాబు గుర్తు చేశారు. ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, కలెక్టర్లదేనన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్ గా ఉన్నామని తెలిపారు. మనం ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 పాలసీలను తీసుకువచ్చి పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నాం. ప్రతీ నెలా ఎస్ఐపీబీ, ఎస్ఐపీబీ ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేశామన్నారు. పవన్ కళ్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారు... ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదు. ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం చేసి చూపిస్తున్నాం. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రమూ తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చాం... దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించింది. అందుకే ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ను అమలు చేయాలని నిర్ణయించామన్నారు.

పవన్ అభినందన

ముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఎకనామిక్ టైమ్స్' అందించే ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కళ్యాణ్ అభివర్ణించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తున్నాయని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మరింత శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ తన సందేశంలో తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

# నిరసనల మధ్య వీబీజీ రామ్ జీ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 లోక్‌సభలో తీవ్ర వ్యతిరేకత మధ్య వీబీజీ రామ్ జీ బిల్లు ఆమోదం పొందింది. బిల్లు ఆమోదంపై ప్రతిపక్షాలు తీవ్రంగా నిరసన తెలిపాయి, బిల్లు పత్రాలను చింపి విసిరేశాయి. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను రేపటికి వాయిదా వేశారు స్పీకర్.భారత్ గ్యారెంటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ లైవ్లీహుడ్ మిషన్ (గ్రామీణ) బిల్లు, అంటే ఒ?ఓ రామ్ జీపై వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ లోక్‌సభలో స్పందించారు. ఈ సమయంలో ప్రతిపక్షాలు బిల్లును వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకువచ్చి కాగితాలు విసిరారు.శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, 'మేము ఎవరిని వివక్ష చూపడం లేదు, బాపూ మాకు ప్రేరణ, ఆయన చాలా భక్తి భావం ఉంది. దేశం మొత్తం మాకు ఒకటే. దేశం మాకు కేవలం భూమి ముక్క కాదు. మా ఆలోచనలు సంకుచితమైనవో, పరిమితమైనవో కావు.'కాంగ్రెస్ ఎంపీ కేజీ వేణుగోపాల్ స్పీకర్‌ను ఉద్దేశించి ఈ బిల్లును ఏదైనా స్టాండింగ్ కమిటీకి లేదా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని కోరారు. అయితే, ఈ బిల్లుపై 14 గంటలకుపైగా చర్చ జరిగిందని చెబుతూ లోక్‌సభ స్పీకర్ ఈ అభ్యర్థనను తిరస్కరించారు. ఈలోగా, ప్రతిపక్షాలు నినాదాలు చేయడం ప్రారంభించినప్పుడు, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చర్చను కొనసాగించాలని కోరారు.మంత్రి శివరాజ్ సింగ్ మాట్లాడుతూ, 'ఎన్ని పథకాలకు నెహ్రూ కుటుంబం పేరు పెట్టారు. రాజీవ్ పేరు మీద 55 రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు పెట్టారు. 74 రోడ్లకు రాజీవ్ పేరు, 15 నేషనల్ పార్కులకు నెహ్రూ పేరు పెట్టారు. పేరు పెట్టే పిచ్చి కాంగ్రెస్‌కే ఉంది.'కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ డిసెంబర్ 16న మాట్లాడుతూ, తాము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని, ప్రతి పథకం పేరు మార్చే పిచ్చి అర్థం కావడం లేదని తెలిపారు. దీనికి ముందు బుధవారం లోక్‌సభలో ఎ-ఉ-ఓీంఓ-ఉ బిల్లుపై 14 గంటల చర్చ జరిగింది. అర్ధరాత్రి 1:35 గంటల వరకు సభ కొనసాగింది, ఇందులో 98 మంది ఎంపీలు పాల్గొన్నారు. ప్రతిపాదిత చట్టాన్ని స్టాండింగ్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఇది 20 ఏళ్ల నాటి ఓఉఔఓఇఅ చట్టానికి బదులుగా వస్తుంది.

# తెలంగాణలో గాంధీ గరం...

హైదరాబాద్, డిసెంబర్ 18నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ కేసులతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాదులో గాంధీ భవన్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం దిశగా కవాతు చేయడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు.వారు సమీపంలోనే ఉన్న బీజేపీ కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు గాంధీ భవన్ ఎదుట బైఠాయించారు. నగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లి ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్ ప్రాంగణం నుంచి బయటకు రాకుండా పోలీసులు గేట్లు మూసివేశారు.కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో గాంధీ భవన్ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నిరసనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, ట్రాఫిక్‌ను పునరుద్ధరించేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడం మానివేయాలని అన్నారు. తన తప్పును బీజేపీ అంగీకరించి సోనియా గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్ష నాయకుడిని లక్ష్యంగా చేసుకుని, కాంగ్రెస్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టింది. వరంగల్, నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్ సహా వివిధ ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు చేపట్టారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను పెద్ద ఎత్తున మోహరించారు. కరీంనగర్‌లో బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించగా, బీజేపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు నిలువరించారు.

కేంద్రం ప్రవేశ పెట్టిన కొత్త ఉపాధి హామీ పథకం బిల్లుపై కాంగ్రెస్ భగ్గుమంది. పథకం పేరు నుంచి మహాత్మ గాంధీ పేరును తొలగించడంపై మండిపడుతోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ ఆఫీసులను ముట్టడించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నించారు. నేరుగా కీలక కాంగ్రెస్ నేతలు రంగంలోకి దిగారు. దీనికి కౌంటర్‌గా గాంధీభవన్‌ను బీజేపీ నేతలు ముట్టడించేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఆదిలాబాద్ నుంచి ఇటు మహబూబ్‌నగర్, ఖమ్మం వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో బీజేపీ ఆఫీస్‌లను కాంగ్రెస్ నేతలు ముట్టడించారు. ఉపాధి హామీ పథకానికి ఉన్న గాంధీ పేరును తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేశారు. వారికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాత్మ గాంధీజీ పేరును చెరిపేయాలని ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని నేతలు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు చేస్తున్న నిరసనలకు వ్యతిరేకంగా బీజేపీ నేతలు కూడా నిరసనలు చేపట్టారు. పలు జిల్లాల్లో బీజేపీ కార్యాలయాలకు రక్షణగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీజేపీ శ్రేణులు నిలబడ్డాయి. దీంతో పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నల్గొండలో తమ కార్యాలయం ముట్టడికి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులపై బీజేపీ శ్రేణులు దాడికి యత్నించడం పరిస్థితిని వేడెక్కించింది.

# మూడు కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం





**ప్రజాబలం ప్రతినిధి, హైదరాబాద్:** నేర నియంత్రణలో 'సరిహద్దులు' చూడొద్దు'జీరో డిలే' విధానం పక్కాగా అమలు చేయాలిహైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్మూడు కమిషనరేట్ల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశంహైదరాబాద్ మహానగర పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ విషయంలో పోలీస్ స్టేషన్ల పరిధులు, కమిషనరేట్ల సరిహద్దులు అడ్డుకాకూడదని నగర సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు, నేరం జరిగిన వెంటనే స్పందించేందుకు 'జీరో డిలే' విధానాన్ని క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆయన చెప్పారు.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వేదికగా మూడు కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం జరిగింది.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, ఐపీఎస్ పాల్గొన్నారు. నగర భద్రత, ట్రాఫిక్ సమస్యలు, నేరస్థుల కదలికలపై సుదీర్ఘంగా చర్చించారు.

సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో నేరస్తులు ఒక కమిషనరేట్ పరిధిలో నేరం చేసి, మరో కమిషనరేట్ పరిధిలోకి వెళు_న్నారని ఉన్నతాధికారుల దృష్టికి క్షేత్రస్థాయి అధికారులు తీసుకువచ్చారు. పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో కింది స్థాయి సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాలని నగర సీపీ సజ్జనర్ అన్నారు. నేరం ఎక్కడ జరిగినా, ఏ కమిషనరేట్ పరిధి అన్నది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలన్నారు.

రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు ఉమ్మడి నిఘా ఉంచాలని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలన్నారు.

రౌడీ షీటర్లు, నేరస్థులు తరచుగా తమ నివాసాలను మారుస్తున్నారని, వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా పక్కా సమాచార మార్పిడి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.

నేరాలతో పాటు నగరంలో ట్రాఫిక్ నిర్వహణపైనా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు.

నగరంలోకి వచ్చే భారీ వాహనాల 'నో ఎంట్రీ' సమయాలను ఒకేలా అమలు చేయాలని, ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ఈ వాహనాలు రోడ్లపైకి రాకుండా, నగరం వెలుపలే నిలువరించాలని అన్నారు.

వారాంతాల్లో మందుబాబులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా, మూడు కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో ఉమ్మడి తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

వాహనదారుల పెండింగ్ చలానాల వసూలు కోసం మూడు కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో 'స్పెషల్ డ్రైవ్'లు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

సరిహద్దు జంక్షన్ల వద్ద సిగ్నల్ టైమింగ్స్ విషయంలో రెండు కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు రియల్ టైమ్ గా సమన్వయంతో పనిచేయాలని, దీనివల్ల వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతాయని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల ట్రాఫిక్ సమస్యలు జటిలమవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమన్వయంతో అడుగులు వేయాలన్నారు.


"నేరస్తులకు సరిహద్దులు ఉండనప్పుడు, పోలీసులకు కూడా ఉండకూడదు. బాధితులకు తక్షణ న్యాయం అందించే 'జీరో డిలే' విధానమే మనకు ముఖ్యం. మూడు కమిషనరేట్లు వేరైనా మన లక్ష్యం 'సేఫ్ హైదరాబాద్' ఒక్కటే. సాంకేతికతను వినియోగించుకుంటూ మూడు కమిషనరేట్ల పోలీసులు 'సింగిల్ ఫోర్స్'లా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరికట్టగలం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదు," అని నగర సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హెచ్చరించారు.

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోందని, ముఖ్యంగా ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడికి మూడు కమిషనరేట్ల సమన్వయం అత్యవసరమని అన్నారు. అధునాతన సాంకేతికతను, సీసీటీవీ నెట్‌వర్క్‌ను అనుసంధానించడం ద్వారా నేరస్తుల కదలికలను రియల్ టైమ్‌లో పసిగట్టవచ్చని అన్నారు.

రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరంలో నేరాల నియంత్రణకు జాయింట్ టీమ్స్ ని ఏర్పాటు చేసి.. మూడు కమిషనరేట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడంలోనూ, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలోనూ సమాచార మార్పిడి కీలకమని గుర్తు చేశారు.

ఈ సమావేశంలో అదనపు సీపీ ఎం.శ్రీనివాసులు, జాయింట్ సీపీలు తఫ్సీర్ ఇక్బాల్, జోయల్ డెవిస్, గజరావు భూపాల్ తో పాటు మూడు కమిషనరేట్లకు చెందిన డీసీపీలు పాల్గొన్నారు.

## గండిపేట జలాశయం కలుషితం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 డిసెంబర్ 2025**గండిపేట నుండి క్యాండ్యూట్ కాలువ ద్వారా మంచినీటి సరఫరాను హైదరాబాద్ ప్రజలకు అందిస్తున్న విషయం జగమెరిగిన సత్యం కాగా, రాబోయే కాలంలో సింగూర్ ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేస్తామని ప్రభుత్వం హెచ్చరిక జారీచేసిన దరిమిలా పరిస్థితులు అనుకూలించక అక్కడ నుండి వచ్చే నీటి సరఫరా రాని పరిస్థితిలో నీటి ఎద్దడిని తట్టుకొని ప్రజల దాహార్తికి గండిపేట నీరే ప్రజలకు శరణ్యం. కొందరు అసాంఘిక శక్తులు త్రాగు నీటి జలాశయమైన గండిపేటలో సెప్టిక్ ట్యాంక్ ద్వారా వ్యర్థాలను తెచ్చి వేయడం పట్ల భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్త పరుస్తు, అందుకు కారణ బూతులైన వారిపై కఠినాతి కఠిన చర్యలు తీసుకోవాలసిన బాధ్యత గండిపేట జలాశయ సంరక్షిక అధికారులది కాగా వారు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రమని, కావున అట్టి చర్యలను చూస్తూ ఉదాసీనత చూపుతున్న సంబంధిత అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని కలిసి కొత్త సర్పంచుల సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 18 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ ను నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామ సర్పంచులు పట్లూర్ పార్టీ ఆఫీసులో ఘనంగా సంతోషంగా అలాయి బలాయి తీసుకొని ముచ్చట్ల వర్షంతో మైమరిచిపోయి ఆనంద గా ఆస్వాదించినట్టు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం ఆనందం అభివృద్ధి అని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ కుమార్ తెలిపారు మరుపల్లి మండల స్థానిక సర్పంచు అభ్యర్థుల్లో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించిన నూతన సర్పంచులకు స్వాగతం సుస్వాగతం అని త్వరలో బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి, ప్రావీణ్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 18 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు, ప్రశాంతంగా పారదర్శకంగా పూర్తవడంలో, సహకరించిన ప్రతి ఒక్కరికి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి,ప్రావీణ్య, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, ఎన్నికల నిర్వహణలో భాగంగా, అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ తో పాటు, ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు, అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు, శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ,ఓటర్లకు, కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు, ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన, పంచాయతీ ఎన్నికలను, విజయవంతంగా పూర్తి చేయడంలో, అందరి సహకారం కీలకమైందని, కలెక్టర్ పేర్కొన్నారు....

## మరనాత విశ్వస సమాజం అనాధ ఆశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు... రవి సింగ్



**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 18:**కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలాజీ నగర్ 115 డివిజన్ లో మరనాత విశ్వస సమాజం అనాధ ఆశ్రమంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో అనాధ పిల్లలతో కేక్ కట్ చేయించి, రెండు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.రవి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు అనాధ పిల్లలతో జరుపుకోవడం సంతోషకరమని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మరొకసారి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ నిరీక్షణ కుమార్ కంచర్ల, శ్రీనివాస్ చారి, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలు తో జగన్ గవర్నర్ కు సమర్పణ

విజయవాడ, డిసెంబర్ 18 వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి గవర్నర్‌తో సమాశం అయ్యారు. లోక్‌భవన్‌లో ఈ భేటీ జరగనుంది. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని చంద్రబాబు చూస్తున్నారని దాన్ని అడ్డుకోవాలని రిక్వస్ట్ చేయనున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ చేసిన ఉద్యమాలకు చాలా మద్దతు వచ్చిందని, ప్రజలు సంతకాలు పెట్టిన ప్రతులను ఆయనకు అందజేయనున్నారు. చంద్రబాబు సొంత గ్రామం నారావారి పల్లెలో కూడా ప్రజలు సంతకాలు చేశారని చెప్పనున్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటికరిస్తున్నారని ఆరోపిస్తూ రెండు నెలల క్రితం వైసీపీ ఉద్యమం చేపట్టింది. దీనికి వ్యతిరేకంగా చాలా రకాలుగా నిరసనలు తెలిపింది. అందులో భాగంగా ప్రజల నుంచి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించింది. రెండు నెలల్లోనే కోటీ 4 లక్షల 11వేల 136 మంది సంతకాలు చేశారని వైసీపీ చెబుతోంది. ప్రతి గ్రామంలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారని వివరించింది. వివిధ దశల్లో ఈ సంతకాలు చేసిన ప్రతులను తాడేపల్లికి చేర్చారు. ఆ ప్రతులను జగన్ జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో పార్టీనేతలు మాజీ మంత్రులు, ఇతర కీలక నేతలు పాల్గొన్నారు.

## విజయ సెంగోట్టయ్యన్‌ను గొప్ప శక్తిగా అభివర్ణించారు

చెన్నై డిసెంబర్ 18 17 డిసెంబర్ 2025న జరిగిన ఒక ర్యాలీలో తమిళ సీనియర్ హీరో, తమిళగ వెట్రి కజగం నాయకుడు విజయ దళపతి అధికారంలో ఉన్న ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించి, దానిని 'దుష్ట శక్తి' అని అభివర్ణించారు, అయితే తన పార్టీ ని 'స్వచ్ఛమైన, నిర్మలమైన శక్తి' అని పేర్కొన్నారు. ఆయన 2026 శాసనసభ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతూ, ఈ ఎన్నికలు భిన్నంగా ఉంటాయని, ప్రజలంతా అర్థం చేసుకుంటారని అన్నారు.విజయ మాట్లాడుతూ, 'నీట్ పరీక్షను రద్దు చేయడం, విద్యా రుణాలను మాఫీ చేయడం వంటి ఎన్ని అబద్ధపు వాగ్దానాలు చేశారు?' అని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలు చేస్తూ, చెరకు, వరి ధాన్యానికి ధరలు నిర్ణయించారని, కానీ పసుపు ధర పెంచడానికి ఏం చేయలేదని, అయితే పరిశోధనా సంస్థలకు కోట్ల రూపాయల టెండర్లు విడుదల చేశారని ఆరోపించారు. నీటిపారుదల, ఉద్యోగాలు, భద్రత, రైతు సంక్షేమంపై ప్రశ్నలు లేవనెత్తుతూ, ఖాళీ పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదని, విద్యార్థులు ఎందుకు బడి మానేస్తున్నారని, మహిళలు సురక్షితంగా ఉన్నారా లేదా అని అడిగారు. ఆయన మాట్లాడుతూ, 'మీరే చెప్పండి, ఇది నిజమేనా? ఇదే వాస్తవం.' అని అన్నారు. సమస్యల పార్టీగా విజయ అభివర్ణించారు, పెరియార్ పేరును దోపిడీ కోసం ఉపయోగించవద్దని అన్నారు. ఎంజీఆర్, జయలలిత కఠినంగా వ్యవహరించడానికి కారణాన్ని వివరిస్తూ, 'ముందు నాకు ఎంజీఆర్, జయలలితపై ఎందుకు అంత కఠినంగా ఉన్నారో అర్థం కాలేదు. ఇప్పుడు నేను పునరుద్ఘాటిస్తున్నాను, ఆఓఐ దుష్ట శక్తి.' అని అన్నారు. ఆయన తన 'రాజకీయ ,సైద్ధాంతిక శత్రువు'గా అభివర్ణించారు.' ప్రశంసిస్తూ, విజయ ఈరోడ్ 'శుభప్రదమైన భూమి' అని పిలిచారు, ఇక్కడ పసుపు పండుతుంది. మంచి ప్రారంభానికి పసుపును ఉపయోగిస్తారు. ఆయన కాలింగరాయన్ కాలువ కథను చెప్పారు, ఒక తల్లి పెరుగు-పాలు అమ్మి డబ్బు ఎలా ఇచ్చిందో వివరించారు. విజయ మాట్లాడుతూ, ప్రజలతో తనకు 34 ఏళ్ల అనుబంధం ఉందని (సినిమాలతో ప్రారంభమైంది), ప్రజలు తనను ఎప్పుడూ నిరాశపరచరని అన్నారు.విజయ జనసమూహాన్ని ఉద్దేశించి, 'నాతో నిలబడతారా?' అని ప్రజలను అడిగారు. జనసమూహం నుంచి వచ్చిన అద్భుతమైన మద్దతుపై ఆయన , 'జీవితాంతం కృతజ్ఞుడిగా ఉంటాను.' అని అన్నారు.ర్యాలీలో మాజీ మంత్రి సెంగోట్టయ్యన్ చేరారు, ఆయనను 'గొప్ప శక్తి' అని విజయ అభివర్ణించారు. విజయ మాట్లాడుతూ, 2026లో కేవలం ఎన్నికల్లో పోటీ చేసేవారినే వ్యతిరేకిస్తామని, మరిన్ని నాయకులు పార్టీలోకి వస్తారని అన్నారు. ముఖ్యమంత్రి చేసిన ఇటీవలి వ్యాఖ్యలపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ, 'మీరు మాకు మీ వ్యక్తిత్వాన్ని ఎలా వివరించాలనుకుంటున్నారు?' అని అడిగారు.ఉచిత పథకాలపై మాట్లాడుతూ, వాటికి వ్యతిరేకం కాదని, కానీ ప్రజలను 'హఅ' అని పిలవడం తప్పు అన్నారు. విజయ తనపై 'సినిమా డైలాగ్'లు చెప్పారని వచ్చిన ఆరోపణలను ఖండించి, 'నేను అవమాన రాజకీయాలు చేయను. విజయ ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటాడు' అని అన్నారు.విజయ పసుపుకు సరైన ధర, విత్తనాల పంపిణీ, ఇసుక తవ్వకాలపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. విజయ అడిగిన ప్రతి ప్రశ్నకు జనసమూహం నుంచి అద్భుతమైన చప్పట్లు, నినాదాలు వచ్చాయి. ఈ ర్యాలీ ఎంఐ 2026 ఎన్నికల ప్రచారానికి బలమైన ప్రారంభంగా చెప్పుకుంటున్నారు.

# భూ వివాదంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌బక్కి వెంకటయ్య








**మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 18:**వివాదంలో ఉన్న స్థలం డాక్యుమెంట్లను నిశితంగా పరిశీలించి ఎవరికీ అన్యాయం జరుగకుండా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మల్కాజిగిరి మండలంలోని సర్వే నంబర్ 354 లో భూవివాద స్థలాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువర్గాల డాక్యుమెంట్లను వెరిఫికేషన్ చేసి పంచనామా తయారు చేసి నివేదికను కమీషన్ కార్యాలయాలనికి పంపాలని ఛైర్మన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఒక వర్గం వారు చూపించిన డాక్యుమెంట్లను పరిశీలించి ఎవరికీ అన్యాయం జరుగకుండా వాస్తవాలను పరిశీలించి తదుపరి చర్య తీసుకుంటామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని వారి భూమిని వారికి ఇప్పిస్తామని ఛైర్మన్ భరోసా ఇచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే పై చేయి

### ఈనెల 22న కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకారం

### ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలకు సై

### కసరత్తు చేస్తూన్న ఎన్నికల సంఘం

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 18 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా:** గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో, అధికార కాంగ్రెస్ పార్టీ అధిపత్యాన్ని ప్రదర్శించింది, ఈనెల 11,14, 17, తేదీల్లో మూడు విడుదలగా జరిగిన పోలింగ్ లో అన్నింటా హస్తం హావ కొనసాగింది,సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను, దక్కించుకొని జోష్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎంపిటిసి, జెడ్పిటిసి, స్థానాలకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,సైతం సానుకూలంగా ఉన్నట్లు సమాచారం, ఈ క్రమంలో ఎన్నికల సంఘం, తగిన కసరత్తు చేస్తోంది, రిజర్వేషన్ల డ్రాఫ్ట్ లిస్టును, ప్రభుత్వానికి సీఎంకు అధికారులు అందించారు, రెండు విడుదలుగా ఎంపిటిసి,జడ్పిటిసి, ఎన్నికలు నిర్వహించాలని, భావిస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తే, ఈనెల 20న,రిజర్వేషన్లు,25న, షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం, న్యాయవివాదాలు రాకుండా, పంచాయతీ ఎన్నికల సలహాలోనే,50% రిజర్వేషన్లను ప్రతిపాదించారు......



## చెరువు ఆయకట్టు కింద ఉన్న పొలాలకు తైబంద్ విషయంలో తహసిల్దార్ తో చర్చ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 18 (ప్రజాబలం) సంగారెడ్డిజిల్లా:** టేక్మాల్ గ్రామంలో చెరువు ఆయకట్టు కింద ఉన్న పొలాలకు, తైబంద్ విషయంలో టేక్మాల్ మండల తహసిల్దార్,తో చర్చిస్తున్న మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, మరియు ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య,మరియు టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మరియు మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య వీరందరి సమక్షంలో తహసిల్దార్, పోయిన సంవత్సరం ఎలాగా ఎంతవరకైతే తైబందు ఉన్నదో అదే రకంగా ఈ సంవత్సరం కూడా తైబందు పెడతాము అని తహసిల్దార్, హామీని ఇచ్చారు ఇప్పుడు ఎలక్షన్స్ లోఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు బిజీగా ఉన్నారు కాబట్టి వారితో చర్చించి రైతులకు అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఈ తైబందువిషయంలో రైతులకు అందరికీ సహకరించిన సర్పంచ్ తిమ్మిగారు సుధాకర్ కి ఉప సర్పంచ్ కి అధ్యక్షులు నాయకులకు అందరికీ టేక్మాల్ గ్రామ ప్రజల తరపున ధన్యవాదములు.....

## భూమయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ టౌన్( ప్రజాబలం దినపత్రిక) డిసెంబర్ -18**వేములవాడ పట్టణానికి చెందిన రైకన పాట భూమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని వేములవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్, నీలం శేఖర్, కూరగాయల శేఖర్, మల్లేశం ఉన్నారు.

## నాచారం డివిజన్ భావానీ నగర్‌లో రూ.40 లక్షల అభివృద్ధి పనులకు ఘనంగా శంకుస్థాపన

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 18:**నాచారం డివిజన్ పరిధిలోని భావానీ నగర్ ప్రాంతంలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భావానీ నగర్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నిధులతో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, కాలనీ మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత చర్యలు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.అభివృద్ధి పనులు పూర్తయ్యాక కాలనీ రూపురేఖలు మారడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన జీవన వాతావరణం ఏర్పడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కాలనీ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, రాధాక్రిష్ణ, వినోద మరియు కాలని వాసులు,ప్రజలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18** : 2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ,ఎర్నెస్ట్ %ఱ% యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు,సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు 2027, కృష్ణా పుష్కరాలు 2028 లను సురక్షితంగా, సవ్యంగా,భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక,సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ %ఱ% యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని,పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదారులు, త్రాగునీరు,పారిశుధ్యం, విద్యుత్,ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ మహేశ్ బి గీతే చేతులమీదుగా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకి నాసా కిట్ల పంపిణీ



**వేములవాడ టౌన్ (ప్రజాబలం దినపత్రిక) డిసెంబర్ -18**వేములవాడ పట్టణంకి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితె చేతుల మీదుగా ఎస్పీ కార్యాలయంలో నాసా ఇట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసా కు సంబంధించిన కార్యక్రమాలు పాటశాలలో జరపడం విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశంగా చెప్పవచ్చని నేటి బాలలే రేపటి పౌరులు వారిని శాస్త్రవేత్తలుగా కూడా చూడవచ్చని ఎంత ఎదగాలన్న విద్యార్థి దశ నుంచే మొదలవుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సుదేష్ కుమారి, నాసా ఇన్చార్జ్ నాగరాజు, డీన్ అంజయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుధీర్, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు

## సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాల వలన ఇబ్బందులు

## వినియోగదారులు సదస్సు లో ఆవేదన

హైదరాబాద్ డిసెంబర్ 18 గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు, సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాల వలన అపార్ట్మెంట్ ల లోని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై లింగం పెల్లి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. లింగం పెల్లి రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు యన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సు లో వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, కంన్స్యూమర్స్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. లింగం పెల్లి లోని పలు అపార్ట్మెంట్ లతో పాటు, బి.యస్.హబిటెంట్ అపార్ట్మెంట్ లో అనుమతి లేని ఆరవ ఫ్లోర్ వల్ల వాటర్ ట్యాంక్ కు బీటలు ఏర్పడి కూలిపోయే పరిస్థితి, లిఫ్ట్ సరిగా పనిచేయక పోవడం, అక్రమ నిర్మాణాల వల్ల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సంవత్సరాల కొలది పెండింగ్లో ఉంచడం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని క్రమంలో త్రాగునీటి చార్జీలు ఎక్కువగా చెల్లించడం జరుగుతున్నదని అపార్ట్మెంట్ వినియోగదారులు నేటి సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ లో అనుమతి లేని నిర్మాణం పై గత రెండు సంవత్సరాల క్రితం తేది 21-10-2023 నుండి ఇప్పటి వరకు శేర్ లింగంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా కూడా అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదని, వినియోగదారులు సదస్సు లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుండి ఫిర్యాదులను సేకరించిన మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ, అపార్ట్మెంట్ ల చట్టం 1987, భవన నిర్మాణ నిబంధనలు 2012 ల ప్రకారం అనుమతులు పొందిన విధంగా నిర్మాణాలు జరగాలని, లేనట్లయితే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు లు అందిన (15) రోజుల్లో అక్రమ నిర్మాణాలను కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే రెండు సంవత్సరాలుగా వినియోగదారుల సమస్యలను పట్టించుకోని కార్పొరేషన్ అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు. అపార్ట్మెంట్ ల చట్టం ప్రకారం ప్రతీ అపార్ట్మెంట్ లో "అపార్ట్మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్" తప్పనిసరి గా ఏర్పడాలని సి.సి.ఐ.రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి తెలిపారు. అపార్ట్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు జరిగితేనే బిల్డర్ నుండి హక్కుల బదలాయింపు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. లింగం పెల్లి లో అపార్ట్మెంట్ అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడం పై న్యాయపరమైన చర్యలకు వినియోగదారుల రక్షణ చట్టాల ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం అపార్ట్మెంట్ చట్టాలకు సంబంధించిన అవగాహన పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ ఫ్లాట్ ఓనర్స్ కార్యవర్గ సభ్యులు యస్. రాము, బి. నవీన్ కూమర్, యం.ఉదయ్ కుమార్, డి.క్రిష్ణ మోహన్, యన్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయ వాది సాజీదా ఖాన్, ఫరా సుల్తానాలు సదస్సులో పాల్గొన్నారు.

## మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్ ఇచ్చిన మాట షురూ, చెయ్యెత్తిమొక్కిన ప్రజలు,కళ్ళముందే,జలధర , ఉటలు








**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 18(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:** మర్పల్లి సర్పంచ్ ఇచ్చిన మాట తప్పుని నాయకుడు మా రామేశ్వర్ అన్న మా, సర్పంచ్,మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గౌరవనీయులు శ్గడ్డం ప్రసాద్ కుమార్ యొక్క ఆశీస్సులతో,మర్పల్లి గ్రామ ప్రజల దీవెనలతో,మర్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన మీరు,మర్పల్లి గ్రామ సర్పంచ్ గా బాధ్యతలను స్వీకరించక ముందే, ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసం, ప్రజల నీటి కష్టాలు తీరాలని ఊరు బాగు కోసం వేసిన మీ తొలి అడుగు ఫలించాలని,ప్రజల నీటి కష్టాలతీరి వారి కళ్ళల్లో ఆనందం కలగాలని,ఇలాగే మీ అభివృద్ధి పనులు చూసి మర్పల్లి గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, మన ఊరు ప్రజల ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మన గ్రామ ప్రజలందరీ ఆశీస్సులతో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తారని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు

## ప్రజా జీవితంలో కూడా న్యాయవాదుల సేవలు అవసరం

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం




**వేములవాడ టౌన్ (ప్రజాబలం దినపత్రిక) డిసెంబర్ -18**గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందిన న్యాయవాదులు ప్రజా జీవితంలో ఆయా గ్రామ ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ, మంచి పేరు సంపాదించుకోవాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తూ దుంద్రపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన జంగం అంజయ్యను, వివిధ గ్రామాల వార్డు సభ్యులుగా గెలుపొందిన మారుమొఖం అనిల్ కుమార్ (మల్లారం), ఖన్నం అనిల్ (అనంతపల్లి), తోట శేఖర్ (నాగయపల్లి)లను గురువారం బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన న్యాయవాదులు ప్రజలకు సేవలందిస్తూ,రాజకీయ విలువలను పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, కోళ్ల శ్రీనివాస్, పర్లపల్లి అంజయ్య, పెంటరాజు, జక్కుల పద్మ తదితరులున్నారు.

## హైదరాబాద్ లో ఒక్కసారిగా అలజడి

## 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు

హైదరాబాద్, డిసెంబర్ 18 హైదరాబాద్ నగరంలో వరుస హత్యలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కేవలం 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు చోటు చేసుకోవడం కలకలం రేపింది. రేయి?పగలు తేడా లేకుండా జరుగుతున్న ఈ హత్యలు, నగరంలో శాంతి భద్రతలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ హత్యలు నడిరోడ్డుపైనే జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ హత్యలలో ఎక్కువ శాతం ప్రతీకార దాడులే కావడం గమనార్హం. పాత కక్షలు, వ్యక్తిగత విరోధాలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలు, పరువు హత్యలు వంటి కారణాలతో నిందితులు హత్యలకు పాల్పడుతున్నారు. ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆన్లైన్, ఆఫ్లైన్ మార్గాల్లో ఆయుధాలు కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కత్తులు, తుపాకులు వంటి ఆయుధాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి మరీ తెచ్చుకుంటున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి.ఈ 9 హత్యల కేసుల్లో మొత్తం 32 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబర్ 1న ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మగు సింగ్ (58) హత్య జరిగింది. క్షుద్ర పూజలు చేస్తున్నాడనే అనుమానంతో ముగ్గురు నిందితులు అతడిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 4న రెయిన్ బజార్లో జునైద్ (35) హత్య జరిగింది. ప్రతీకార చర్యలో భాగంగా యాకుత్పురా వద్ద జునైద్పై దాడి చేసి, ఆరుగురు నిందితులు హత్య చేశారు. డిసెంబర్ 7న చంద్రన్నగుట్టలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కుట్ర చేస్తున్న మోడీ

## స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్ట కొట్టడమే

## కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్

## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:**పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మండిపడ్డారు.స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు.పార్టీ పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ
ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటున్నదని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీరామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే రోహిత్ రావు తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీ
ర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రా లపైమోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు. చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత..
భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్(విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు, శ్రీనివాస్ చౌదరి, సాన సత్యనారాయణ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం గౌడ్,తొడుపునూరి శివరామ కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్,లింగం,సరాఫ్ యాదగిరి,ప్రభాకర్, నాగరాజు హరిత, అశ్విని, గోదల జ్యోతి, తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, శంకర్,బెండేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com